మదరసాలో, స్కూళ్ళలో, కాలేజీలలో చదువుకొను
బాలబాలికలకు అంతిమ ప్రవక్తత్వ పరిచయము మరియు
ఖాదియానీల ద్రోహ పరిజ్ఞానమును కలిగించు రచన

# అంతిమ ప్రవక్తత్వము - క్విజ్

## (ప్రశ్న - జవాబుల రూపమున)


సంకలనము & కూర్పు

ముహమ్మద్ అర్షద్ అలీ ఖాస్మీ,



ప్రచురణ

మజ్లిసె తహఫ్ఫుజ్ ఖత్మె నుబువ్వత్ ట్రస్ట్,

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

మదరసాలలో, స్కూళ్ళలో, కాలేజీలలో చదువుకొను
బాలబాలికలకు అంతిమ ప్రవక్తత్వ పరిచయము మరియు
ఖాదియానీల ద్రోహ పరిజ్ఞానమును కలిగించు రచన

# అంతిమ ప్రవక్తత్వము - క్విజ్

## (ప్రశ్న - జవాబుల రూపమున)


సంకలనము & కూర్పు

**ముహమ్మద్ అర్షద్ అలీ ఖాస్మీ,**

**తెలుగు అనువాదము:** అల్లాహ్ సంప్రీతిని కాంక్షించు,

**షేక్ మస్తాన్ సాహబ్,** ఎం.ఎ., ఎం.ఎడ్.,
రిటైర్డ్ తెలుగు లెక్చరర్,
# 3-8-S4-333, చంబడి వీధి, జామియ మసీదు (మర్కజ్) దగ్గర, .
తిరుపతి, ఫోన్ : 9440508450, 9177867575.



**ప్రచురణ**

**మజ్లిసె తహఫ్ఫుజ్ ఖత్మె నుబువ్వత్ ట్రస్ట్,**
**తెలంగాణ & ఆంధ్రప్రదేశ్**

## వివరములు

All Rights Reserved.

| | |
|---|---|
| పేరు | : అంతిమ ప్రవక్తత్వము - క్విజ్ |
| సంకలన కర్త | : **ముహమ్మద్ అర్షద్ అలీ, ఖాసిమీ.** |
| అనువాదము | : **షేక్ మస్తాన్ సాహబ్** |
| పేజీలు | : 80 |
| కాపీలు | : 2000 |
| మొదటి ముద్రణ | : మార్చ్, 2015 |
| వెల | : Rs. 40/ |
| ప్రచురణ | : మజ్లిసె తహఫ్ఫుజ్ ఖత్మె నుబువ్వత్ ట్రస్ట్, తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్. |


## లభించు ప్రదేశములు

1. **మజ్లిసె తహఫ్ఫుజ్ ఖత్మె నుబువ్వత్ ట్రస్ట్, తెలంగాణ & ఏ.పి.**
   అలమాస్ మసీదు ప్రక్కన, కాలి ఖబర్, చాదర్‌ఘాట్, హైదరాబాద్ - 24
   ఫోన్ : 9849436632, 9985030527
   Email: mtknap@gmail.com
2. **మక్తబ కలీమియ,** హజరాతె యూసుఫైన్(రహ్మ) చౌరాస్తా,
   నాంపల్లి, హైదరాబాద్. ఫోన్ : 9885655591
3. **హిందుస్థాన్ పేపర్ ఎంపోరియమ్,** చార్మినార్, హైదరాబాద్.
   ఫోన్: 9246543507
4. **హుదా డిస్ట్రిబ్యూటర్ల్,** పురానీహవేలీ, హైదరాబాద్.
   ఫోన్:040-24514892
5. **దక్కన్ ట్రేడర్స్,** మొఘల్‌పుర, హైదరాబాద్. ఫోన్: 040-24521777

# విషయ సూచిక

| వరుస నంబరు | విషయము | పేజీ నంబరు |
|---|---|---|
| | విషయసూచిక | iii |
| | పండితాభిప్రాయము | iv - vii |
| | సంకలన కర్త విన్నపము | viii- x |
| 01. | అంతిమ ప్రవక్తత్వమును విశ్వశించుట | 1 |
| 02. | మీర్జాగులామ్ ఖాదియానీ స్థితిగతులు | 8 |
| 03. | మిర్జా గులామ్ ఖాదియానీ యొక్క వివిధములైన ఆరోపణలు/వాదములు | 10 |
| 04. | మిర్జా గులామ్ ఖాదియానీ యొక్క దుష్ట కార్యములు | 15 |
| 05. | మీర్జా ఖాదియానీ యొక్క అసత్యపు భవిష్యజ్ఞానము | 19 |
| 06. | మిర్జా ఖాదియానీ యొక్క అసత్యపు పలుకులు | 24 |
| 07. | మిర్జా ఖాదియానీ యొక్క పరస్పర విరుద్ధమైన పలుకులు | 26 |
| 08. | అల్లాహ్ విషయముగా ఖాదియానీ యొక్క అవిధేయపు రచనలు | 29 |
| 09. | హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు విషయముగా | 30 |
| 10. | ప్రవక్తల విషయముగా | 34 |
| 11. | పవిత్రమైన ఖుర్‌ఆన్ విషయముగా | 36 |
| 12. | పవిత్రమైన మక్కా & మదీనా పట్టణముల విషయముగా | 39 |
| 13. | హజరాత్ సహాబా కిరామ్ (అనుచరులు) రజియల్లాహుల విషయముగా | 41 |
| 14. | సామాన్య మానవుల విషయముగా | 44 |
| 15. | ఇస్లామ్ యొక్క శత్రువులతో ఖాదియానీయుల సంబంధములు | 48 |
| 16. | ఖాదియానీయులతో సంబంధబాంధవ్యాల విషయముగా షరీఅత్ యొక్కఆజ్ఞలు | 51 |
| 17. | ఖాదియానీయులకు ప్రతికూలముగా ఉలమాల అభిప్రాయములు | 54 |
| 18. | హజ్రత్ ఇమామ్ మహ్‌దీ అలైహ్‌కు సంబంధించి ఇస్లామీయ విశ్వాసములు | 59 |
| 19. | హజ్రత్ ఈసా అలైహిస్సలామ్‌కు సంబంధించి ఇస్లామీయ విశ్వాసములు | 63 |

*******

# పండితాభిప్రాయము

అల్లాహు తఆలా తన సృష్టిలోని మానవుల సన్మార్గ దర్శనము కొరకు ప్రవక్తలను మరియు వార్తాహరులను పంపెను. ఈ పరంపర హజ్రత్ ఆదమ్ అలైహిస్సలామ్‌తో ప్రారంభమై హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి దివ్య అవతరణతో అంతమైనది. ఆయన (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారు అంతిమ ప్రవక్త మరియు అంతిమ వార్తాహరులు. ఆయన (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారిని కేవలము ప్రవక్తగా మరియు వార్తాహరునిగా మాత్రమే విశ్వసించిన చాలదు. ఆయన (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారిని అంతిమ ప్రవక్తగాను, అంతిమ వార్తాహరునిగాను అంగీకరించుట ఇస్లామ్ విశ్వాసములలో ఒక ముఖ్య నియమము. దీనినే "అఖీదయె ఖతమె నబువ్వత్" అందురు. దీనిని అంగీకరించక, నిరాకరించినవారు విశ్వాసి మరియు ముస్లిమ్ కాలేరు.

అల్లాహ్ యొక్క అస్తిత్వము మరియు గుణ విశేషణముల నన్నింటిని విశ్వసించి నప్పటికీ ఏకత్వమును అంగీకరించనిచో ఎట్లు ప్రయోజన ముండదో, అట్లే ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారిని ప్రవక్త మరియు వార్తాహరునిగా అంగీకరించినను, అంతిమ ప్రవక్తయని అంగీకరించనిచో, ఎటువంటి ప్రయోజన ముండదు.

అంతిమ ప్రవక్తత్వము సత్యమైయున్నది. ఎవరైనా తన వివేచనా దృష్టితో ఆలోచించినను అంతిమ ప్రవక్తత్వమును నిరాకరించలేదు. మన ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) తరువాత ఎవరైన తాను ప్రవక్తనని అపద్ధపు ప్రకటన చేసుకొనినను దానిని విశ్వసించడు.

అంతిమ ప్రవక్తత్వ విశ్వాసము వలన శ్రేష్ఠమైన అనుగ్రహములు కలవు. **మొదటిది:** ఇస్లామ్ ధర్మము సార్వజనీన మైనది. సర్వ ప్రపంచమునకు మార్గదర్శకమైనది. పూర్వపు ప్రవక్తలు తమ జాతికో, లేక తమ ప్రాంతమునకో పరిమితమై యుండిరి. కాబట్టి వారి బోధనలు కూడ తమ జాతికో లేక తమ ప్రాంతమునకో పరిమితమై యుండెడివి. వారి బోధనలు ప్రపంచ వ్యాప్తిని పొందలేదు. కాని ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి ఇస్లామ్ మత బోధనలు జాతి రంగు ప్రాంత భేదము లేకుండా ప్రపంచమంతట వ్యాప్తి పొందినవి.

**రెండవది:** అంతిమ ప్రవక్తత్వపు విశ్వాసము కారణముగా ఇస్లామ్ ధర్మము మరియు ధర్మాదేశములు పరిపూర్ణములైనవని తెలియు చున్నది. అదెట్లనగా, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి పూర్వపు ప్రవక్తల కాలములో మానవుల ఆత్మస్థితిగతుల, లక్షణస్వభావముల ననుసరించి ధర్మాదేశములు వచ్చు చుండినవి. వాటి ననుసరించి పూర్వకాలపు ప్రజల శిక్షణ అంచెలంచెలుగా సాగుతూ వచ్చినది. అందు వలననే ఒక ప్రవక్త తరువాత ఇంకొక ప్రవక్త వచ్చినప్పుడు, (ఏదో కొంత) మార్పు చేర్పులు, హెచ్చు

తగ్గులు జరుగుతూ యుండినవి. ఆ ధర్మశాస్త్రములు (సర్వప్రవక్తల ఏకైక ధర్మమైన) ఇస్లామ్ యొక్క సంపూర్ణమైన అంతిమ స్థానమును పొందలేక పోయినవి.

గత ధర్మశాస్త్రములకు విరుద్ధముగా మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి మహత్వపూర్వక కాలము నాటికి మానవులు ఆత్మపరముగను, మరియు ఇతర అవసరమైన సాధనములు క్రమేణా సంపూర్ణముగా సమకూర్చబడి యుండినవి. మరియు ఆత్మజ్ఞాన వికాసము ఔన్నత్యపు టాకాశమును తాకి యుండినది. అందు వలన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ద్వారా ప్రకటింప బడిన ధర్మశాస్త్రపు మూల శాసనములలో మార్పుల చేర్పుల అవసరము కలుగ లేదు. కావుననే ఈ ధర్మశాసనమును సంపూర్ణమైనట్లు ప్రకటింప బడినది. ఒకవేళ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి నబువ్వత్ (ప్రవక్తత్వము) మరియు రిసాలత్ (గ్రంథసందేశహరత) అంతము కాకుండిన యెడల ఇస్లామ్ ధర్మపు సంపూర్ణత యొక్క ప్రకటన జరిగి యుండెడిది కాదు.

**మూడవది:** అంతిమ ప్రవక్తత్వపు విశ్వాసపు కారణము వలననే ఇస్లామ్ యొక్క రక్షణ కొరకు వాగ్దానము (అల్లాహ్‌చే) చేయ బడినది. ఇది మార్పులు చేర్పులు కాకుండ రక్షణ విషయముగా (అల్లాహ్‌చే) అభయము లభించినది. ఎందుకనగా మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు రాక పూర్వము ప్రజలు తమ ధర్మశాస్త్రములలో, మత ఆదేశములలో తమకు నచ్చిన మార్పులు చేర్పులు చేసుకొను చుండిరి. తరువాతి కాలములో వచ్చిన ప్రవక్తలు ఆ మార్పులను చేర్పులను సరిచేయు చుండిరి. ఇప్పుడు మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు అంతిమ ప్రవక్త అయి నందున, ఈయన గారి తరువాత ఇంకొక ప్రవక్త వచ్చే ఆస్కారము లేదు. ఇష్టాను సారముగా మార్పులు చేర్పులు జరిగిన, వాటిని సవరించే వీలు లేదు. కావున పూర్వపు ధర్మశాస్త్రములకు లభించని రక్షణ బాధ్యత హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ధర్మశాస్త్రమునకు అల్లాహ్‌చే అభయము లభించినది. ఈ విధముగా ఈ అంతిమ ధర్మశాస్త్రములో మార్పులు చేర్పుల ద్వారములు మూసివేయ బడినవి. కావున మార్పుచేర్పులకు అవకాశము పూర్తిగా లేకుండా పోయినది.

పై విషయములను బట్టి మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు అంతిమ ప్రవక్త అగుట మానవాళికి ఒక మహత్తరమైన వరప్రసామని తెలియు చున్నది.

ఇస్లామ్ యొక్క మౌలిక విశ్వాసముల వలె అంతిమ ప్రవక్తత్వపు విశ్వాసమును గూర్చి పరిజ్ఞానము కలిగి సచేతనముగా యుండుట విశ్వాసుల (ముస్లిమ్‌ల) యొక్క మౌలిక అవసరమై యున్నది. కారణ మేమనగా ఒక విశ్వాసికి తన ఆచరణలలోని లోపము మరియు నిరక్ష్యము వలన కలుగు నష్టము కన్నను తప్పుడు విశ్వాసము వలన మరియు సరియైన విశ్వాస జ్ఞానము లేకుండుటచే కలుగు నష్టము అత్యధికమై యున్నది.

కావున అంతిమ ప్రవక్తత్వ పరిజ్ఞానమునకు సంబంధించి “ఖతమె నబువ్వత్ క్విజ్” అను చిరు పుస్తకమును ప్రశ్నోత్తర విధానములో సంకలనము చేయబడినది. ఈ పుస్తకపు సంకలన కర్త నా అనుంగు మిత్రుడు మౌలానా ముహమ్మద్ అర్షద్ అలీ ఖాసిమీ గారు (వారి పుణ్యకార్యములలో అభివృద్ధి కలుగుగాక) విద్యార్థులకు మరియు యువకులకు ముఖ్యముగా ఆధునిక విద్యా సంస్థలలో విద్య నభ్యసించు విద్యార్థులకు అంతిమ ప్రవక్తత్వము మరియు ఖాదియానీయత్వము యొక్క ఉపద్రవమును గూర్చి తెలియ పరచుట మరియు మానసికముగా వారిని సంసిద్ధులను చేసి తమ్ముతాము రక్షించుకొను నట్లు చేయుట ఈ సంకలనము యొక్క ముఖ్యఉద్దేశ్యమై యున్నది.

విద్యార్థులు తమ విద్యాభ్యాసము తరువాత అనేక సామాజిక రంగములలో బాధ్యతాయుతమైన శాఖలలో అనేక బాధ్యతలు నిర్వహించుట జరుగును. అందువలన భవిష్యత్ ప్రణాళికల సాకార, సార్థకత మరియు కృతార్థతకు  గాను విద్యార్థి దశలోనే వారి మానసిక శిక్షణ అవసరమై యున్నది. ఈ పుస్తకము నందు స్కూలు మరియు కాలేజీల విద్యార్థుల ప్రకృతి మరియు ప్రవృతుల కనుగుణముగా వారి మానసిక స్థాయిని దృష్టిలో యుంచుకొని ప్రశ్నలు–సమాధానములు తయారు చేయబడినవి. ఖాదియానీయత విషయముగా సాధారణముగా చర్చకు వచ్చు అన్ని విషయములు ఇందు కలవు. ఉదాహరణమునకు అంతిమ ప్రవక్తత్వము, ఈసా అలైహిస్సలామ్ జీవితము, మహ్దీ అలైహిస్సలామ్ గారి ఆగమనము, మిర్జా ఖాదియానీ యొక్క జీవిత విశేషాలు మొదలగునవి.  వీటిని ఏకాగ్రతతో చదివి అర్థము చేసుకొనిన వారు ఖాదియానీ ఉపద్రవమును పూర్తిగా అర్థము చేసుకొన గలరు. మరియు ఆ ఉపద్రవము నుండి తమ్ము తాము కాపాడుకొన గలరు. అట్లే ఇతరులను కూడ కాపాడ గలరు. ఈ ప్రశ్న జవాబులను బాగుగా అవగాహన చేసుకొనిన తరువాత విద్యార్థుల మధ్య దశల వారీగా పోటీలు నిర్వహించిన అత్యుత్తమ ఫలితము లభించునని అశించు చున్నాను. ఇన్షా అల్లాహ్. (అల్లాహ్ తలచుకుంటే)

ఈ పుస్తక సంకలన కర్త, ఖాదియానీయతను నిరోధించుటకు ఏర్పడిన కార్యదక్షతగల సగౌరవము, మరియు ప్రామాణికమైన సంస్థ “మజ్లిసె తహప్ఫుజ్ ఖత్మె నుబువ్వత్, తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ ” యొక్క చురుకైన సెక్రటరీ మౌలానా ముహమ్మద్ అర్షద్ అలీ ఖాసిమీ గారు. గౌరవులైన మౌలానా గారు రాత్రింబవుళ్ళు అంతిమ ప్రవక్తత్వపు విశ్వాస పరిరక్షణ సంబంధ కార్యములకే తమ జీవితను త్యాగము చేసి యున్నారు. అంతిమ ప్రవక్తత్వపు విశ్వాస పరిరక్షణ సంబంధ ఉపన్యాసముల కొరుకు ఆంధ్ర రాష్ట్రములోను, ఇతర రాష్ట్రములలోను ఆహ్వానింపబడు చున్నారు. అల్లాహు తఆలా వీరికి ప్రసంగించుట యందు ప్రత్యేక ప్రావీణ్యమును ప్రసాదించి యున్నాడు. యువకులను చైతన్యవంతులు చేసి శిక్షణ ఇచ్చుట యందును వీరు సిద్ధహస్తులు. ఈ కార్యక్రమముల నిర్వహణలో ఈయన గారు సత్‌సాంప్రదాయతను కలిగి యున్నారు. అంతిమ ప్రవక్తత్వపు

విశ్వాస పరిరక్షణ సంబంధముగల అధిక సంఖ్యాక యువకులు మౌలానా గారితో సన్నిహిత సంబంధము కలిగి యున్నారు. అల్లాహు తఆలా గౌరవనీయులైన మౌలానా సేవలను అంగీకరించుగాక.

"అంతిమ ప్రవక్తత్వపు విశ్వాస పరిరక్షణ సమితి" ఆధ్వర్యములో ఈ పుస్తకము ప్రచురించబడు చున్నది. "ఆల్ ఇండియా అంతిమ ప్రవక్తత్వపు విశ్వాస పరిరక్షణ సమితి, దారుల్‌ఉలూమ్, దేవ్‌బంద్" యొక్క శాఖ అయిన "అంతిమ ప్రవక్తత్వపు విశ్వాస పరిరక్షణ సమితి, తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్." ఖాదియానీయతను నిరోధించే కార్య క్రమములలో నిమగ్నమై యున్నది. గ్రామములలో మకాతిబ్ (ఉర్దు పాఠశాలల) స్థాపన, మశీదుల నిర్మాణము, వితంతువులకు, అనాధలకు, అంగవైకల్యముగల వారికి ఆర్థిక సహాయ సహకారములు అందజేయుట, ఖుర్బానీ మరియు ఇఫ్తార్‌ల ఏర్పాటు, మరియు ఖాదియానియత్ విషయ సంబంధ పుస్తక ప్రచురణ, వితరణ మరియు విస్తరణ – ఈ అంతిమ ప్రవక్తత్వపు విశ్వాస పరిరక్షణ సమితి ఆధ్వర్యములో ఎడతెరిపి లేకుండా పరంపరగా చేయుచున్న ప్రముఖమైన కార్యక్రమములు.

అల్‌హందు లిల్లాహ్, (సమస్త స్తోత్రములు అల్లాహ్ కొరకే) ఇట్టి సేవలు మరియు వ్యాపకాల వల్ల అనేక ప్రాంతాలలో ఖాదియానీయుల నుండి ఉపద్రవములు అంతమగు చున్నవి. ఖాదియానీయులచే ప్రభావితులైన సాధారణ ముస్లిమ్ సోదరులు తమ విశ్వాసమును హరించు ఉపద్రవములలో చిక్కుకున్నందుకు క్షమాపణ (తౌబ) కోరుకొను ఆత్మజ్ఞానబోధన మరియు అవకాశము లభించినది. మరియు సాధారణ ముస్లిమ్‌లలో పై సమితి కార్యకలాపాలకు గుర్తింపు లభించినది. ఈ కార్యవర్గ సభ్యుల సమూహము అభివృద్ధి వికాసాల బాటపై పయనించు చున్నది. చిత్తశుద్ధి మరియు పట్టుదలతో ముందుకు సాగించు చున్నది. ఈ సమూహము తన ఆశయ గమ్యమును చేరునట్లు అల్లాహ్ అనుగ్రహించుగాక.

ఈ పుస్తకమును అల్లాహ్ తన సృష్టిలోని మానవుల సన్మార్గదర్శన కొరకు ఉపకరణముగా చేసి మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారితో వారి ధర్మసమాజము (ఉమ్మత్) యొక్క సంబంధము, ఆయన సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ప్రవక్తతా లక్షణ అవగాహనా సుమాల సౌరభాలతో ఘుభాళించాలని అల్లాహ్‌ను ప్రార్థించు చున్నాను. వల్లాహు వలియ్యుత్తౌఫీఖ్, వహువల్ ముస్తఆన్. (మరి అల్లాహ్‌యే అంతర్జ్ఞానము ప్రసాదించువాడు. మరియు అతడే ఈ సందర్భముగా సహాయపడువాడు)

29, ముహర్రముల్‌హరామ్, 1435 (హి)
4, డిశంబరు, 2013 (క్రీ.శ.)

ఖాలిద్ సైఫుల్లా రహ్మానీ,
జనరల్ సెక్రటరీ,
అంతిమ ప్రవక్తత్వపు విశ్వాస పరిరక్షణ సమితి,
తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్.

# సంకలనకర్త సవినయ విన్నపము

చరిత్రలో ఇస్లామ్‌కు వ్యతిరేకముగా అనేక ఉపద్రవములు సృష్టించినవారు వివిధ కాలములలో వివిధ ప్రాంతములలో అనేకులు పుట్టిరి. ప్రతి ఒక్కరు తన రోగగ్రస్థ మానసిక కారణముగా ఇస్లామ్ శత్రువుల ప్రతినిధులై, ఇస్లామ్‌నకు నష్టము కలిగించుటకున్నూ, స్వతంత్రమైన వంకర మానసిక పరిస్థితికి తలఒగ్గి ఇస్లామ్‌ను బలహీన పరచుటకున్నూ ప్రయత్నించిరి. కాని వారి కోరికలు ఎండమావులు గానే మిగిలి పోయినవి. వారు తమ నీచమైన నెరవేరని దుష్టవాంఛలతోనే మట్టిలో కలిసి పోయిరి. ఇస్లామ్ అనుయాయులు ప్రేమ, అభిమానముల ప్రాతిపదికన ఇస్లామ్‌కు వ్యతిరేకముగా లేవనెత్తిన ఉద్యమాలను, ఉపద్రవములను, దుష్టకార్యములను గట్టిగా ఎదుర్కొని సంపూర్ణముగా నిరోధించిరి. ఆ దుష్టుల అశుద్ధ నిర్ణయాలను తుడిచి వేసి, ఆ దుష్టుల నామములు చరిత్ర పుటలకే పరిమితము చేసిరని ఇస్లామ్ చరిత్ర తెలియ జేయు చున్నది.

అటువంటి ఇస్లామ్ వ్యతిరేక ఉపద్రవములలో హీనాతి హీనమైన "ఖాదియానీ ఉపద్రవము" ఒకటి. ఖాదియానీ తెగ వ్యవస్థాపకుడైన మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ దురదృష్టవశాత్తు మన దేశములోనే జన్మించెను. మన ప్రవక్తను, ఇస్లామ్‌ను, ఇస్లామ్ సిద్ధాంతములను, సాంప్రదాయములను ఇతడు కించపరచి నంతగా ఇంతకు పూర్వము గడచిన మార్గభ్రష్ట దుష్ట సమూహములలోని ఎవ్వరు కూడ చేసియుండ లేదు.

ఆంగ్లేయులు భారత దేశమును ఆక్రమించియున్న సమయమున, ముస్లిమ్‌లు భారత స్వాతంత్ర్య కొరకు పోరాడుచు భారత దేశాభిమానమును చాటుచున్న సమయమున, దానిని అంతమొందించ వలెనను దురుద్ధేశ్యముతో దుష్ట మానసిక రోగ గ్రస్థుడైన మిర్జా ఖాదియానీ తన తెగ యొక్క పునాదిని వేసెను.

భారత దేశపు ముస్లిమ్‌లు ఆంగ్లేయులను గట్టిగా ఎదుర్కొనుటచే, ఆంగ్లేయులు మిక్కిలి సంకటములో పడిరి. ముస్లిమ్‌లకు దేశ స్వాతంత్ర్యము కన్నను గొప్ప సమస్యను సృష్టించిన మనము ఈ సంకటము నుండి గట్టెక్కగలమని విక్టోరియా మహారాణి సలహాదారులు ఆమెకు సలహానిచ్చిరి. ఆ సలహామేరకు

ముసల్మానులను దేశ స్వాతంత్ర్యము నుండి మత రక్షణ వైపు మరల్చుటకు, మిర్జా ఖాదియానీని ప్రవక్తనని అసత్యపు ప్రకటన చేయుటకు దుర్బోధించిరి. ఈ విధముగా ఖాదియానీ తెగ ఆవిర్భావము జరిగినది. అప్పటి నుండి ఇస్లామ్ శత్రువుల నీడలో ఈ తెగ ఆలనా పాలనా జరుగుచూ వచ్చినది. నేటికినీ ఈ తెగలు ఇస్లామ్ శత్రువుల సహాయ సహకారములు లభించుచునే యున్నవి. అందువల్లనే ఈ తెగ నేటికిని హేయరహితముగా సమూలముగా యున్నది.

అనాదిగా ఇస్లామ్‌ను కించపరచే నేరస్థులను దగ్గరకు చేర్చి పెంచి పోషించడమే యూరపు దేశాల మానసిక తత్వము. దీని కొరకు సజీవ ఉదాహరణములు అనేకములు కలవు. ఇటీవలి సజీవ ఉదాహరణలు: సల్మాన్ రష్దీ, తస్లీమ నస్రీన్ మొదలగునవి. ఇస్లామ్ మరియు మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి పట్ల నేరము చేసిన వారిని ముస్లిమ్‌లు మట్టుబెట్ట దలచినప్పుడు, ఆ నేరస్థులు తమ దేశమును విడిచిపెట్టి, ఇస్లామ్ శత్రువుల శరణు కోరి, ఇస్లామ్‌కు శత్రు స్థావరమైన లండన్ వెళ్ళి తలదాచు కొను చున్నారు. ఇటువంటి దుష్టాత్ములు, నేరప్రియులు, మరియు ఉపద్రవము కలిగించు వారి నుండి సామాన్య ముస్లిమ్‌లను కాపాడుటకుగాను ఇస్లామ్ పట్ల ప్రేమాభిమానములుగల వారిని అల్లాహు తఆలా నియమించి యున్నాడు.

యువకులు మరియు క్రొత్త తరాలవారు ముఖ్యముగా స్కూలు మరియు కాలేజీ విద్యార్థులు భావికాలపు నాయకులు మరియు మార్గదర్శకు లగుదురు. భవిష్యత్తులో సమాజము మరియు దేశపు నాయకత్వపు పగ్గాలు వీరి చేతుల్లోకి వస్తాయి. వీరి ఆలోచన మరియు ఆచరణా విధాన ప్రభావము సమాజముపైనేకాక యావత్తు దేశముపై పడుతుంది. ఈ ప్రత్యేకత వలన ప్రతి ఉద్యమకారులు, ఆదర్శ సమాజములు తమ ఆశయములను యువకులకు చేరవేయుట అవసరమని భావించు చున్నారు. అంతేకాక వీరియందు తమ ఆశయాల వ్యాప్తికి ప్రత్యేక శ్రద్ధ వహించు చున్నారు. మజ్లిసె తహఫ్ఫుజె ఖతమె నబువ్వత్ ట్రస్ట్, తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ (అంతిమ ప్రవక్తత్వ విశ్వాస పరిరక్షణ సమితి) యంత్రాంగము, అంతిమ ప్రవక్తత్వ విశ్వాసమును సార్వజనీనము చేయుట మరియు ఖాదియానీ ఉపద్రవమును సర్వనాశనము చేయుటను ఆశయముగా కలిగి యున్నది. తన ఆశయ సాధన కొరకు పై సమితి అనేక ప్రణాళికలు అమలు చేయుచున్నది.

వాటిలో ఒకటి విద్యార్థులను మరియు యువకులను తమ యంత్రాంగ మందలి విడదీయలేని భాగముగా చేసికొనుట మరియు వీరి ఆలోచనలను మానసిక భావములను అంతిమ ప్రవక్తత్వ విశ్వాసమునకు అనుకూలముగా మలచుకొనుట అయి యున్నది. అంతేగాక విద్యార్థి దశ దాటిన తరువాత ఎక్కడున్నను అంతిమ ప్రవక్తత్వ విశ్వాసమునకు సంబంధించి పూర్తి అవగాహన కలిగి సచేతనముగా యుండునట్లు శిక్షణ నిచ్చుట మిక్కిలి అవసరమని భావించి యున్నది. ఎందుకనగా భావి జీవితములో ఒక పోలీస్ ఆఫీసర్ గానీ లేక ఒక మినిస్టర్ గానీ అయి నప్పుడు ముస్లిమ్‌లకు ఖాదియానీయులకు ఏదైన సమస్యలు తలెత్తినప్పుడు ఖాదియానీయుల పూర్వపరాలు తెలియనిచో సరియైన తీర్మానములు చేయలేరు.

సదరు సమితి యొక్క ఈ ఉద్దేశ్యమును నెరవేర్చుటకుగాను, ఈ అల్పుడు (సంకలనకర్త) "ఖత్మెనబువ్వత్ క్విజ్" అను పేర ఈ చిరు పుస్తక సంకలనము చేసితిని. ఇందు స్కూలు మరియు కాలేజీ విదార్థుల స్వభావమును, మానసిక ఆలోచనా సరళిని దృష్టిలో యుంచుకొని అంతిమ ప్రవక్తత్వ విశ్వాసము మరియు ఖాదియానీల మూలముగా కలుగు ఉపద్రవములకు సంబంధించి కొన్ని ప్రశ్నలు జవాబులు తయారు చేయబడినవి. ఇన్షా అల్లాహ్, ఈ ప్రశ్నలు సమాధానముల ప్రాతిపదికగా విద్యార్థినీ విద్యార్థుల మధ్య పోటీలు నిర్వహించిన, వారి విషయ పరిజ్ఞానములో వికాసాభివృద్ధులు జరుగుటయే కాక వారి మానసిక మరియు ఆలోచన ధోరణిలోను పురోభివృద్ధి కలుగును.

నా ఈ చిరు ప్రయత్నము ద్వారా సదరు సమితి ఆశయములలో సంపూర్ణ కృతార్థత లభించునట్లు అల్లాహ్ అనుగ్రహించుగాక. ఈ అల్పుని అత్యల్ప ప్రయత్నము అల్లాహ్ సన్నిధిలో నా క్షమాపణ కొరకు కారణమగునట్లును, ప్రళయ దినాన నామన్నింపు కొరకు సిఫారసు చేయువారి (మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్) దర్బారు నుండి అట్టి సిఫారసు బిక్షము ప్రసాదింప జేయమనియు అల్లాహ్‌ను ప్రార్థించు చున్నాను.

21, షత్‌బాన్, 1434. హిజ్రీ.
1, జూలై, 2013. (క్రీ.శ)

ముహమ్మద్ అర్షద్‌అలీ, ఖాసిమీ,
సేవకుడు, అంతిమ ప్రవక్తత్వపు విశ్వాస
పరిరక్షణ సమితి, తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్.

బిస్మిహీ తఆలా

# 1. అంతిమ ప్రవక్తత్వమును విశ్వశించుట

**1.** అంతిమ ప్రవక్త అని విశ్వసించుట అనగా భావమేమి?

**జ.** మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు చివరి ప్రవక్త అనియు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి తరువాత ప్రళయము వరకు ప్రవక్త లెవ్వరును రారని (జన్మించరని) మనస్ఫూర్తిగా విశ్వసించుటనే అంతిమ ప్రవక్త అని విశ్వసించుట యొక్క భావము.

**2.** మొట్టమొదటి ప్రవక్త ఎవరు? మరియు చిట్ట చివరి ప్రవక్త ఎవరు?

**జ.** మొట్టమొదటి ప్రవక్త హజ్రత్ ఆదమ్ అలైహిస్సలామ్, మరియు చిట్టచివరి ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు.

**3.** అంతిమ ప్రవక్త అను విశ్వాసమును ప్రకటించు ఖుర్ఆన్ వాక్యము నొక దానిని తెలుపుము?

**జ.** పవిత్రమైన ఖుర్ఆన్ లోని 22 వ కాండ మందలి 33 వ సూరహ్ అహ్జాబ్ నందలి 40వ వాక్యము. ఇందు "ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు మీ పురుషులలో నెవ్వరికిని తండ్రి కారు. కానీ అల్లాహు తఆలా యొక్క ప్రవక్త అయి ఉన్నారు. మరియు ప్రవక్తలందరి లోను చివరివారై యున్నారు. మరియు అల్లాహు తఆలా ప్రతి విషయమును బాగుగా ఎరుంగును" అని కలదు.

**4.** ఇస్లామ్ పరిపూర్ణమైన దనుటకు ఖుర్ఆన్ లోని నిదర్శనమును చూపుము?

**జ.** పవిత్రమైన ఖుర్ఆన్ లోని 22 వ కాండ మందలి 5 వ సూరహ్ మాయిదహ్ నందలి 3వ వాక్యము దీనికి నిదర్శనము. ఇందు " నేను ఈ రోజు మీ కొరకు మీ ధర్మమును (మతమును) సంపూర్ణము గావించి, మీ కొరకు మా అనుగ్రహమును పరిపూర్ణము కావించితిని. మీ కొరకు ఇస్లామ్ ధర్మమును సమ్మతించితిని." అని కలదు.

**5.** హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు సమస్త ప్రపంచమందలి మానవుల కందరికి ప్రవక్త అనుటకు ఖుర్ఆన్ లోని నిదర్శనమును చూపుము?

**జ.** పవిత్రమైన ఖుర్ఆన్ లోని 8 వ కాండ మందలి 7 వ సూరహ్ అత్‌రాఫ్ నందలి 158 వ వాక్యము దీనికి నిదర్శనము. ఇందు "(ఓ ప్రవక్తా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ ! మీరు) పలకండి, ఓ ప్రజలారా! నేను మీ అందరి కొరకు అల్లాహ్‌చే పంపబడిన ప్రవక్తను" అని కలదు.

**6.** ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ తరువాత నబీ రారు కానీ రసూల్ వస్తారు అని చెప్పుట సమంజసముగా యుంటుందా?
**జ.** అట్లు చెప్పుట సమంజసము కాదు. "నా తరువాత నబీలు మరియు రసూల్‌ల పరంపర అంతమై పోయినది" అని మన ప్రవక్త హ్జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారే స్వయముగా తెలిపి యున్నారు. కావున అట్లు చెప్పుట సమంజసము కాదు.

## గమనిక

ప్రవక్తలలో కొందరికి క్రొత్త గ్రంథము మరియు ధర్మ శాస్త్రము నివ్వబడినది. అటువంటి వారిని రసూల్ అని అందురు. మరి కొందరు పూర్వపు ప్రవక్తల యొక్క గ్రంథమును, పూర్వపు ధర్మశాస్త్రమును అనుసరించిరి. వారిని నబీ అని అందురు.

**7.** మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి తరువాత గ్రంథము ఇవ్వబడని నబీ రాగలడా?
**జ.** రాలేదు. 'నా తరువాత ఏ ప్రవక్తయు రాదు' అని మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు చెప్పి యున్నారు. ఇందు గ్రంథము కలిగిన వారు, గ్రంథము లేనివారు అను ప్రసక్తే లేదు.

**8.** ఆరాధనల మూలముగా లేక రాజకీయముగా ఎవరైనా ప్రవక్త కాగలరా?
**జ.** లేదు. అట్లు అగుటకు వీలు లేదు. అల్లాహు తఆలా, తాను ఇష్టపడిన వారికి ప్రవక్త పదవి నిచ్చును. (అల్‌అత్‌రాఫ్)

**9.** నబీ మరియు రసూల్ లలో గల తేడా ఏమిటి?
**జ.** గ్రంథము కలిగినను, గ్రంథము లేకున్నను ప్రతి ప్రవక్తను నబీ అని అందురు. కానీ గ్రంథము కలిగిన ప్రవక్తనే రసూల్ అని అందురు. ఉదాహరణమునకు మన ప్రవక్త హ్జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్

గారు, హ(జ్రత్ మూసా అలైహిస్సలామ్ గారు, హ(జ్రత్ దావూద్ అలైహిస్సలామ్ గారు, హ(జ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు.

**10.** ప్రవక్తత్వము అంతమైన దనుటకు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి హదీసు నుండి నిదర్శనమును చూపుము?
**జ. "అన ఖాతమున్నబియ్యీన, లా నబియ్య బఅ్దీ"** (నేను చిట్ట చివరి ప్రవక్తను. నా తరువాత ప్రవక్తలు లేరు.)

**11.** హ(జ్రత్ ఆదమ్ అలైహిస్సలామ్ గారు మొదటి ప్రవక్త అనియు, హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు చిట్ట చివరి ప్రవక్త అను నిదర్శనములను మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి హదీసు నుండి చూపుము?
**జ.** "ఖత్‌మె నుబువ్వత్ కామిల్" అను గ్రంథములోని 232 వ పేజీలో " ఓ అబూజర్ రజియల్లాహు అన్హు ! ఆదమ్ అలైహిస్సలామ్ గారు మొదటి ప్రవక్త మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ చిట్ట చివరి ప్రవక్త" అని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపి నట్లు అబూజర్ రజియల్లాహు అన్హు గారు తెలిపి యున్నారు. (ఖత్‌మె నబువ్వత్ కామిల్, పే.232)

**12.** ఒకవేళ మన ప్రవక్త హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి తరువాత కూడ ప్రవక్తత్వము యుండి యుండినచో, ఎవరు ప్రవక్త యగుదురు?
**జ.** రెండవ ఖలీఫా అయిన సయ్యిదినా ఉమర్ ఫారూఖ్ రజియల్లాహు అన్హు గారు ప్రవక్త అయ్యేడి వారు. (నేను అంతిమ ప్రవక్తను కానిచో), "నా తరువాత ఉమర్ రజియల్లాహు అన్హు గారు ప్రవక్త అయి యుండెడి వారు" అని మన ప్రవక్త హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారే స్వయముగా తెలిపి యున్నారు. (సుననె తిర్మిజీ)

**13.** మన ప్రవక్త హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఎంత మంది అపద్ధపు ప్రవక్తలు పుట్టెదరని తెలిపి యున్నారు?
**జ.** "నేనే చిట్టచివరి ప్రవక్తను. నా తరువాత ఏ ప్రవక్తయు లేదు. అయి నప్పటికి, నా అనుచర సమాజములో 30 మంది అపద్ధపు వాదులు పుట్టెదరు. మేము ప్రవక్తలమని పలికెదరు" అని మన ప్రవక్త హ(జ్రత్ ముహమ్మద్

సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపి యున్నారు. (సుననె తిర్మిజీ)

**14.** ఇస్లామ్ అనుచరులలో ప్రవక్తనని అందరికన్నా మొట్టమొదట అపద్ధము పలికిన వ్యక్తి ఎవరు?
**జ.** అస్వద్ అన్సీ

**15.** అస్వద్ అన్సీ విషయముగా మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఏమి సెలవిచ్చిరి?
**జ.** అతనిని చంపుటకు ఆజ్ఞాపించిరి.

**16.** అస్వద్ అన్సీను ఏ సహాబీ చంపిరి?
**జ.** ఫిరోజ్‌దిల్మీ రజియల్లాహు అన్హు.

**17.** సహాబా రజియల్లాహు అన్హుమ్ ల (ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి సహచరులు) మొదటి సమావేశము ఎందుకు జరిగినది?
**జ.** అపద్ధపు ప్రవక్త అని చెప్పిన ముసీలమ బిన్ హబీబ్ (కిజ్జాబ్) నకు విరుద్ధముగా యుద్ధము ప్రకటించుట కొరకు జరిగినది.

**18.** కిజ్జాబ్ అనగా అర్ధమేమిటి?
**జ.** కిజ్జాబ్ అనగా మిక్కిలి అబద్ధములు చెప్పువాడు అని అర్థము.

**19.** కిజ్జాబ్ అనునది ముసైలమహ్ యొక్క పేరా?
**జ.** కాదు, ఇది ముసైలమహ్ యొక్క బిరుదు. ఇతడు ప్రవక్త నని అపద్ధపు ప్రకటన చేయుట వలన, మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు అతనికిచ్చిన బిరుదు.

**20.** ముసైలమహ్ కిజ్జాబ్ ఎవరు?
**జ.** అబద్ధపు ప్రవక్తనని ప్రటించు కొనినవాడు.

**21.** ముసైలమహ్ కిజ్జాబ్ ఏ కాలములో తాను ప్రవక్తనని ప్రకటించు కొనెను?
**జ.** ముసీలమ కిజ్జాబ్ మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి జీవిత కాలము లోని చివరి రోజులలో తాను ప్రవక్తనని అపద్ధపు ప్రకటన చేసుకొనెను.

**22.** ముసైలమహ్ కిజ్జాబ్, తాను ప్రవక్తనని ప్రకటించు కొనిన విషయము, మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారికి తెలుసునా?
**జ.** అవును, తెలియును. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఒక స్వప్నమును చూచిరి. అందు మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి రెండు చేతుల యందును బంగారు కడియములు కలవు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు నోటితో ఊదగా, ఆ రెండు కడియములు ఎగిరి పోయినవి. తరువాత మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఆ స్వప్న ఫలితమును తెలియ జేయుచు, ఆ రెండు బంగారు కడియముల భావమేమనగా, యమామకు చెందిన వ్యక్తి ముసీలమహ్ మరియు అస్వద్ అన్సీ అని పలికిరి. వీరు ప్రవక్తలుగా ప్రకటించు కొందురు అని పలికిరి.

**23.** ముసీలమహ్ కిజ్జాబ్, ఏ ప్రాంతము వాడు?
**జ.** ముసీలమహ్ కిజ్జాబ్, యమామ ప్రాంతములో నుండిన వాడు.

**24.** ముసీలమహ్ కిజ్జాబ్ తో జరిగిన యుద్ధము పేరేమిటి? అది ఏ సంవత్సరములో జరిగినది?
**జ.** ముసీలమహ్ కిజ్జాబ్‌తో జరిగిన యుద్ధము పేరు 'యమామ'. అది 11 వ హిజ్రీలో అనగా క్రీ.శ. 632 లో జరిగినది.

**25.** నహారుర్రిజాల్ ఎవరు?
**జ.** ఇతను మొదట ముస్లిమ్ అయి యుండెను. తరువాత ఇస్లామ్ మతమును విడిచి ముసీలమ కజ్జాబ్‌ను అనుసరించెను.

**26.** నహారుర్రిజ్జాల్ ముస్లిమ్‌గా యుండి నప్పుడు మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు అతనికి ఏ పని కొరకు నియమించి యుండిరి?
**జ.** మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు నహారుర్రిజ్జాల్ ను యమను ప్రజలకు ఇస్లామ్ బోధనలను తెలియ జేయు కార్యము కొరకు నియమించి యుండెను.

**27.** నహారల్‌రజ్జాల్ యమను వెళ్ళి ఏ అసత్యమును మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారికి అంటగట్టెను?
**జ.** నహారల్‌రజ్జాల్ యమను వెళ్ళి ముసీలమ కజ్జాబ్, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారితో ప్రవక్త పదవి యందు భాగస్థుడై యున్నాడని అపధ్ధము చెప్పెను.

**28.** ముసీలమ కజ్జాబ్‌ను అనుసరించువారు ఎందరుండిరి?
**జ.** 40,000 మంది యుండిరి.

**29.** యమామ యుద్ధమందు ముసీలమ కజ్జాబ్‌ను అనుసరించువారిలో ఎందరు నరక ప్రవేశము చేసిరి?
**జ.** అంతిమ ప్రవక్త రక్షకులైన సహాబా కిరామ్ (రజియల్లాహు అన్‌హుమ్) (హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి సహచరుల) ల చేతి యందు ముసీలమ కజ్జాబ్ యొక్క సైన్య మందలి 27,000 మంది నరకమును చేరిరి.

**30.** యమామ యుద్ధమందు ఎంతమంది సహాబాలు (రజియల్లాహు అన్‌హుమ్) (హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి సహచరులు) వీర స్వర్గమును పొందిరి?
**జ.** 1200 మంది సహాబాలు (రజియల్లాహు అన్‌హుమ్) (హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి సహచరులు) వీర స్వర్గమును పొందిరి.

**31.** యమామ యుద్ధములో ఎంత మంది హుఫ్ఫాజ్ (ఖుర్‌ఆన్‌ను కంఠపాఠము చేసిన వారు) వీర స్వర్గమును పొందిరి?
**జ.** 700 మంది హుఫ్ఫాజె సహాబా వీర స్వర్గమును పొందిరి.

**32.** యమామ యుద్ధములో ఎంత మంది బదరీ సహాబా (బదరు యుద్ధములో పాల్గొనిన సహాబాలు) వీర స్వర్గమును పొందిరి?
**జ.** 70 మంది బదరీ సహాబాలు వీర స్వర్గమును పొందిరి.

**33.** యమామ యుద్ధములో ఎవరు విజయము పొందిరి?
**జ.** అల్లాహు తఆలా ముస్లిమ్‌లకు విజయమును చేకూర్చెను.

**34.** ముసీలమ కజ్జాబ్ తలపై ఖడ్గముతో దాడి చేసిన సహాబ పేరేమిటి?

**జ.** హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ రజియల్లాహు అన్హు.

**35.** ముసీలమ కజ్జాబ్‌ను నరక ప్రవేశము చేయించిన సహాబీ పేరేమిటి?
**జ.** హజ్రత్ వహ్షీ (రజియల్లాహు అన్హు) బిన్ హర్బ్.

**36.** హజ్రత్ వహ్షీ (రజియల్లాహు అన్హు) బిన్ హర్బ్‌ను అంతమొందించిన తరువాత ఏమి పలికెను?
**జ.** అవిశ్వాసపు స్థితి యందు ఒక పవిత్రమైన వ్యక్తిని (హజ్రత్ అమీర్ హంజా (రజియల్లాహు అన్హును) చంపిన అపరాధముచే నరక శిక్షకు పాత్రుడనై యుంటిని. విశ్వాసపు స్థితి యందు నీచమైన వ్యక్తిని (ముసీలమ కజ్జాబ్‌ను) అల్లాహు తఆలా నా చేతులతో చంపించి, నా పూర్వపు పాపములో కొంత వరకు పోగొట్టెను (క్షమించెను).

**37.** అంతిమ ప్రవక్తత్వము విషయముగా మొదట వీర స్వర్గమును పొందిన సహాబీ పేరును తెలుపుము?
**జ.** హజ్రత్ జైబ్ బిన్ జైద్ అన్సారీ రజియల్లాహు అన్హు

**38.** యమామ యుద్ధములో వీరగతిని పొందిన హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు గారి సోదరుని పేరేమిటి?
**జ.** హజ్రత్ జైద్ రజియల్లాహు అన్హు బిన్ ఖత్తాబ్.

**39.** అంతిమ ప్రవక్తత్వ రక్షణ కొరకు చేయబడిన యుద్ధములో అందరి కన్నా మొదటి సైన్యాధిపతి ఎవరు?
**జ.** హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజియల్లాహు అన్హు.

**40.** ప్రవక్తనని చాటుకొనిన స్త్రీ యొక్క పేరేమిటి?
**జ.** సజాహ్ బిన్తె హారిస్.

**41.** గడచిన 1400 సంవత్సరాల చరిత్రలో తాము ప్రవక్తలమని చాటుకొనిన దురదృష్టవంతుల పేర్లను కొన్నింటిని తెలుపుము?
**జ.** ముసైలమహ్ కజ్జాబ్, అస్వద్‌అన్సీ, బహాఉల్లాహ్, మిర్జాగులామ్ అహ్మద్ ఖాదియానీ, సిద్దీఖ్‌దీన్‌దార్.

************

## 2. మిర్జాగులామ్ ఖాదియానీ స్థితిగతులు

**42.** క్రీ.శ. 19వ శతాబ్ధములో తాను ప్రవక్తనని చాటుకొనిన వాడెవడు?
**జ.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ .

**43.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ ఏ కుటుంబములో జన్మించెను?
**జ.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ ముస్లిమ్‌ల కుటుంబములో జన్మించెను?

**44.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ యొక్క తల్లిదండ్రులెవరు?
**జ.** తండ్రి పేరు గులామ్ ముర్తజా, మరియు తల్లి పేరు చరాగ్ బీబీ.

**45.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ ఎక్కడ జన్మించెను?
**జ.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ భారత దేశములోని పంజాబ్ రాష్ట్రములో గురుదాస్‌పూర్ జిల్లా లోని ఖాదియాన్ గ్రామములో జన్మించెను.

**46.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ ఏ సంవత్సరములో పుట్టెను?
**జ.** క్రీ.శ. 1839/1840 లో జన్మించెను. (రూహానీ ఖజాఇన్, భా. 13, పే. 162 నుండి 195)

**47.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ ఎంత వరకు చదివి యుండెను?
**జ.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ ముఖ్‌తారీ వరకు చదివి యుండెను.

**48.** మిర్జా గులామ్ ఖాదియానీ ఏ పరీక్ష యందు ఉత్తీర్ణుడు కాలేదు?
**జ.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ ముఖ్‌తారీ యందు ఉత్తీర్ణుడు కాలేదు.

**49.** మిర్జా గులామ్ ఖాదియానీ ఇంగ్లీషు విద్య నభ్యసించి యుండెనా లేదా?
**జ.** మిర్జా గులామ్ ఖాదియానీ రెండు మూడు ఇంగ్లీషు పుస్తకములు చదివి యుండెను. (సీరతుల్ మహ్‌దీ, భా. 1, పే. 137)

**50.** ఇంగ్లీషు అధ్యాపకుని పేరేమిటి?
**జ.** డాక్టర్ అమీర్‌షాహ్. (సీరతుల్ మహ్‌దీ, భా. 1, పే. 137)

**51.** మిర్జా గులామ్ ఖాదియానీ అరబీ, ఫారసీ మరియు పవిత్రమైన ఖుర్ఆన్ ఎవరి ద్వారా అభ్యసించెను?

**జ.** ఫజ్లె ఇలాహీ, ఫజలె అహ్మద్, గుల్అలీషాహ్ (రూహానీఖజాయిన్, భా. 13, పే. 162–195)

**52.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ ముఖ్తారీ మొదట ఏ పని చేయు చుండెను?

జ. సియాల్కోట్ లోని ఆఫీసు యందు మున్షీ (వ్రాతగాడు) పనిని చేయు చుండెను. (సీరతుల్ మహ్దీ, భా. 1, పే. 3)

**53.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీకు మున్షీ పని వలన ఎంత జీతము లభించు చుండెను?

**జ.** నెల 1కి 15 రూపాయలు.

**54.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ ఎన్ని సంవత్సరములు ఉద్యోగము చేసెను?

**జ.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ 1964 నుండి 1968 వరకు, అనగా నాలుగు సంవత్సరములు ఉద్యోగము చేసెను.

**55.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ ఉద్యోగమును విడిచి పెట్టిన తరువాత ఏమి చేయు చుండెను?

**జ.** జమీన్దారీ పనులు చేయు చుండెను.

**56.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ జమీన్దారీ పనులేకాక, వేరే పనులు ఏమి చేయు చుండెను?

**జ.** మత విద్యకు సంబంధించిన పుస్తకములను శ్రద్ధగా చదువు చుండెడివాడు.

************

# 03. మిర్జా గులామ్ ఖాదియానీ యొక్క వివిధములైన ఆరోపణలు/వాదములు

**57.** మిర్జా ఖాదియానీ మొట్టమొదట ఏ విధముగా తన పరిచయమును చేసుకొనెను?
**జ.** ఇస్లామ్‌పై మునాజ్రర (సంవాదము) ద్వారా తనను తాను పరిచయము చేసుకొనెను.

**58.** మిర్జా ఖాదియానీ ఎవరితో మునాజ్రర (సంవాదము) చేయు చుండెను?
**జ.** క్రిస్టియన్లతోను, ఆర్యసమాజపు ప్రజలతోను మునాజ్రర చేయు చుండెను.

**59.** మునాజ్రర యొక్క ఫలితమేమి యయ్యేడిది?
**జ.** తరచుగా ఓడిపోయేవాడు. ఎదుటి వ్యక్తిపై ప్రతీకారము తీర్చుకొనుట కొరకు "నీకు చావు వస్తుంది, నీవు చంపబడుతావు" అని వారిని శపించేవాడు. ఇది కూడ రుజువయ్యేది కాదు. ఓడిపోయాననే ఇతని బాధ ఇంకను అధికమయ్యేది.

**60.** 1879 లో మిర్జా ఖాదియానీ ఏ పుస్తకమును రచించెదనని ప్రకటించెను?
**జ.** బరాహీనె అహ్మదియ (సీరతుల్‌మహ్‌దీ, భా. 2, పే. 151)

**61.** ఈ పుస్తకములో మిర్జా ఖాదియానీ ఏమి రచించెదనని ప్రకటించెను?
**జ.** ఇస్లామ్ సత్యనిరూపణకు సంబంధించిన 300 ప్రమాణాలను రచించెదనని ప్రకటించెను.

**62.** ఈ పుస్తకమును ఎన్ని సంపుటములుగా రచించెదనని ప్రకటించెను?
**జ.** 50 సంపుటములు

**63.** బర్‌హీనె అహ్మదియ విషయము ఏమైనది?
**జ.** 1880 నుండి 1884 వరకు నాలుగు సంపుటములు ముద్రింప బడినవి. 1905 లో ఐదవ సంపుటము ముద్రింప బడినది. (సీరతుల్‌మహ్‌దీ, భా. 2, పే. 154)

**64.** మిర్జా ఖాదియానీ 50 సంపుటములలో రచించెదనని చెప్పిన మాటను నిలబెట్టు కొనెనా?
**జ.** "లేదు. 50 మరియు 5 లో కేవలము ఒక సున్నా తేడాయే కదా ఉన్నది, కాబట్టి 50 అన్న వాగ్దానము పూర్తి అయినది" అని మిర్జా ఖాదియానీ పలికెను.

(రూహానీ ఖజాయిన్, భా. 21, పే. 9)

## హెచ్చరిక

ఓ సోదరా! చందా తీసుకొని అతను జాతిని మోసము చేసెనని మీరందురేమో, ప్రవక్తనే మోసము చేయువాడు జాతిని ఏమైనా చేయగలడు.

**65.** బరాహీనె అహ్మదియాలో మిర్జా ఏమి వ్రాసెను?
**జ.** తన వ్యక్తిత్వమును గురించి ప్రకటించు కొనెను. అల్లాహ్ నుండి దివ్య ప్రేరణ కలుగుట, అల్లాహ్ నుండి నియమింప బడుటను గురించి చాటుకొనెను.

**66.** బరాహీనె అహ్మదియలో ముఖ్య విషయ మేమిటి?
**జ.** దివ్యబోధ (వహి) పరంపర ముగియ లేదు, ముగియదు కూడ.

**67.** మిర్జా ఖాదియానీ దివ్యబోధల (వహి) లో ఏమి యున్నది?
**జ.** ఖుర్ఆన్‌లో లేని కొన్ని విషయములు, మధ్య మధ్యలో కొన్ని హదీసులు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ యొక్క ఆదేశములు) మధ్య మధ్యలో మిర్జా ఖాదియానీ యొక్క హిందూ దేశపు అరబ్బీ పలుకులు కొన్ని కలవు.

**68.** మిర్జా ఖాదియానీ 1881లో ఏమని ప్రకటించు కొనెను?
**జ.** "అల్లాహ్ తన దివ్య వాణిలో నా పేరు బైతుల్లాహ్ అని పేర్కొనెనని" ప్రకటించు కొనెను.

**69.** 1882 వ సంవత్సరములో మిర్జా ఖాదియానీ ఏమని ప్రకటించు కొనెను?
**జ.** తాను "నవనీకరణకర్త" అని పేర్కొనెను. "నేను ఈ యుగములో 'ముజద్దిద్' అనగా వైతాళికుడనని" అల్లాహు తఆలా వహీ ద్వారా నాకు తెలిపెనని ప్రకటించు కొనెను. (రూహానీ ఖజాయిన్, భా. 13, పే. 201)

**70.** 1882 వ సంవత్సరములో మిర్జా ఖాదియానీ చేసిన రెండవ ప్రకటన ఏమిటి?
**జ.** "నేను 'మామూర్', అల్లాహు తఆలా తరపున నియమింప బడియున్నాను" అని ప్రకటించు కొనెను. (రూహానీ ఖజాయిన్, భా. 18, పే. 210)

**71.** 1882 వ సంవత్సరములో మిర్జా ఖాదియానీ చేసిన మూడవ ప్రకటన ఏమిటి?
**జ.** "నేను 'నజీర్' అనగా అల్లాహు తఆలా పట్ల భయమును కలిగించు వాడనని"

ప్రకటించు కొనెను. అతను ప్రకటించు కొనిన పలుకుల భావమిది: "ఎవరి తండ్రి తాతలు భయపెట్టబడలేదో, వారిని భయపెట్టుట కొరకు అల్లాహు తఆలా నీకు (మిర్జా ఖాదియానీకి) ఖుర్ఆన్‌ను నేర్పెను". (రూహానీ ఖజాయిన్, భా.21, పే.66)

**72.** 1882 వ సంవత్సరములో మిర్జా ఖాదియానీ చేసిన మూడు ప్రకటనలు ఏమిటి?

**జ.** 1. తాను ఆదమ్ అని పేర్కొనెను.
2. తాను మర్యమ్ అని పేర్కొనెను.
3. తాను అహ్మద్ అని పేర్కొనెను. (రూహానీ ఖజాయిన్, భా. 1, పే. 590)

**73.** 1882 వ సంవత్సరములో మిర్జా ఖాదియానీ తన బుద్ధిమాలిన పలుకులకు ఏమని వివరణ యిచ్చెను?

**జ.** మర్యమ్ అనగా ప్రవక్త ఏసుక్రీస్తు తల్లి అనీ, ఆదమ్ అనగా మానవుల తండ్రి ఆదమ్ అలైహిస్సలామ్ అనీ, అహ్మద్ అనగా అంతిమ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ అనీ అర్థము కాదు. కానీ ప్రతి చోట వినయుడనైన నేను (మిర్జా ఖాదియానీ) అనే అర్థము వర్తిస్తుంది. (తజ్‌కిరహ్, పే. 70)

**74.** 1882 వ సంవత్సరములో మిర్జా ఖాదియానీ ఏ విషయముగా చాటింపు చేసెను?

**జ.** తాను ప్రవక్తనని పేర్కొనెను. తనకు దివ్య ప్రేరణ కలిగినదనియు అందు "నీకు సమస్త లోకములలో ఔన్నత్యమును ప్రసాదించి, అందరి కొరకు నిన్ను పంపు చున్నాను" అని తెలుప బడినది, అని పలికెను. (రూహానీ ఖజాయిన్, భా.17, పే.353)

**75.** 1886 వ సంవత్సరములో ఏ విషయమును ప్రకటించెను? అందు ఎవరిని అవమాన పరచెను?

**జ.** ఏకత్వము మరియు ఏకాంతము యొక్క ఆరోపణలు చేసెను. అతను తెలిపిన దివ్యవాణి పలుకులు ఇవి: "నా ఏకత్వము మరియు నా ఒంటరి తనము వలె నీవున్నాను, నీవు నా నుండి నేను నీ నుండి యున్నాను."

**గమనిక :** ఇందు మిర్జా ఖాదియానీ అల్లాహు తఆలాను అవమాన పరచెను.

**76.** 1886 వ సంవత్సరములో మిర్జా ఖాదియానీ వ్రాసిన పుస్తకము పేరేమిటి?

**జ.** సుర్మయె చష్మె ఆర్య. (ఆర్యుల కంటి కాటుక)

**77.** 1890 వ సంవత్సరము వరకు మిర్జా ఖాదియానీ ఏవిషయమై ప్రకటించు చుండెను?

**జ.** కేవలము దివ్య ప్రేరణను గూర్చి పలుకు చుండెను. (సీరతుల్ మహ్‌దీ,భా. 1,పే. 39)

**78.** 1891 వ సంవత్సరము, జనవరి నెల, 24 వ తేదీన మిర్జా ఖాదియానీకి ఉత్తరము వ్రాసిన వ్యక్తి ఎవరు?

**జ.** హకీమ్ నూరుద్దీన్.

**79.** హకీమ్ నూరుద్దీన్ ఉత్తరము నందు ఏ విషయమై ప్రోత్సాహము కల్పించెను?

**జ.** మసీహ్ మౌవూద్ (వాగ్దానము చేయబడిన మసీహ్) అని పలకమని ప్రోత్స హించెను.

**80.** 1891 వ సంవత్సరములో ఏమని ప్రకటించెను?

**జ.** తనను తాను మర్యమ్ కుమారుడైన మసీహ్‌నని ప్రకటించు కొనెను. అతనిచే ప్రేరేపిత పలుకులివి: "మేము నిన్ను మర్యమ్ కుమారుడైన మసీహ్‌గా చేసితిమి."(రూహానీఖజాయిన్,భా. 3,పే. 442)

**81.** మిర్జా ఖాదియానీ తాను మసీహ్ మౌవూద్ అని పలికి, ఏమి నిరూపించ దలచెను?

**జ.** "ముస్లిమ్‌లు ఎదురు చూచు చున్న ఈసా అలైహిస్సలామ్ మరణించెను. ఏ ఈసా అలైహిస్సలామ్ వస్తారని చెప్పబడినదో, (వాగ్దానము చేయబడినదో) ఆ ఈసా అలైహిస్సలామ్‌ను నేనే" అని మిర్జా చెప్ప దలచెను.

**82.** 1892 వ సంవత్సరములో ఏమని ప్రకటించెను?

**జ.** "కున్‌ఫయకూన్" అని పలికెను. నీవు దేనినైనా సృష్టించ (చేయ) దలచినచో, నీవు దానితో "అగుము" అనిన అది అగును. (రూహానీ ఖజాయిన్, భా. 21, పే. 124)

**83.** క్రీ. శ. 1894 వ సంవత్సరములో మిర్జా ఏ రెండు విషయములను గూర్చి ప్రకటించెను?

**జ.** "మసీహ్ మరియు మహ్‌దీనని" ప్రకటించు కొనెను. ఎవరి కొరకు ప్రజలు నిరీక్షించు చున్నారో, ఆ మసీహ్ మౌవూద్ మరియు మహ్‌దీ మస్‌వూద్ నీవేనని" అల్లాహ్ తెలియ జేసెను. (రూహానీ ఖజాయిన్, భా. 8, పే. 275)

**84.** 1901 వ సంవత్సరము నుండి 1908 వ సంవత్సరముల మధ్య కాలములో మిర్జా ఏ ప్రకటనపై స్థిరముగా యుండిపోయెను?

**జ.** 1901 వ సంవత్సరము నుండి 1908 వ సంవత్సరముల మధ్య కాలములో మిర్జా, తాను ప్రవక్త అని ప్రకటించుకొని, ఇట్లు పలికెను. నేను ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి అవతారమై యున్నాను. నా అవతారమందు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి ప్రవక్తత్వపు సమస్త విశిష్టతలు గలవు. కావున నేను ప్రవక్త అని ప్రకటించు కొనిన వేరు వ్యక్తిని కాను. (నేనే ముహమ్మద్‌ను) (రూహానీ ఖజాయిన్)

**85.** మిర్జా ఖాదియానీ నుబువ్వత్ మరియు రిసాలత్‌లలో ఏవిషయముగా ప్రకటనలు చేసెను?

**జ.** మిర్జా ఖాదియానీ రెండింటి విషయములో ప్రకటించెను. నేను రసూల్‌ను, మరియు నబీను కూడ, అనగా అల్లాహ్‌చే పంపబడిన వాడను మరియు అల్లాహ్ నుండి అదృశ్య వార్తలను పొందు వాడను. (రూహానీ ఖజాయిన్, భా. 18, పే. 211)

**86.** మిర్జా ఖాదియానీ స్థిరమైన ధర్మశాస్త్రము కలవానిగా నిరూపించు ఆధారములను తెల్పుము?

**జ.** ధర్మశాస్త్రము (షరీఅత్) అంటే ఏమిటో అలోచించండి. ఎవరైతే తన దివ్యవాణి ద్వారా కొన్ని చేయ వలసిన పనులు (ఆజ్ఞలు), కొన్ని చేయరాని పనులు (నిషేధాజ్ఞలు) తెలిపి, తన అనుచర సమాజము కొరకు ఒక చట్టమును (షరీఅత్‌ను) నిర్ణయించనో, అతడే ధర్మశాస్త్రము కలవాడయ్యెను. నా దివ్యవాణిలో కూడ చేయ వలసిన పనులు (ఆజ్ఞలు), మరియు చేయరాని పనులు తెలుప బడి యున్నవి. కావున నా విరోధులు నేరస్థులయ్యిరి. (రూహానీ ఖజాయిన్, భా. 17, పే. 435)

**87.** పై ఆరోపణలకు విరుద్ధముగా తనను గూర్చి మిర్జా ఖాదియానీ యొక్క ద్విపద కవిత్వమును (షెఅ్ర్) వినిపించుము?

**జ.** అతని ద్విపద కవిత్వపు భావము: ఓ ప్రియమైన వాడా! నేను మట్టిలోని పురుగును. ఆదమ్ సంతతికి చెందిన వాడను కాను. మానవులచే ఏవగింపబడు స్థానములో నున్నాను. మరియు మానవునికి సిగ్గుదాయకముగా నున్నాను.

***********

## 04. మిర్జా గులామ్ ఖాదియానీ యొక్క దుష్ట కార్యములు

**88.** మిర్జా ఖాదియానీని సామాన్య ప్రజానీకము ఏ పేరుతో పిలుచు చుండిరి?
**జ.** గామాకానా

**89.** మిర్జా ఖాదియానీని అతని తండ్రి తన పింఛనును తీసుకొని రమ్మని పంపినప్పుడు మీర్జా ఖాదియానీ ఆ పింఛనును తీసుకొని పారిపోయెను. ఆ పింఛను సొమ్ము ఎంత యుండినది?
**జ.** 700 రూపాయలు.

**90.** రాత్రివేళ మిర్జా ఖాదియానీ యొక్క కాళ్ళు ఒత్తుచుండిన పరస్త్రీ యొక్క పేరేమి?
**జ.** భాను.

**91.** మిర్జా ఖాదియానీ గది యందు పహరా యిచ్చు చుండిన పర స్త్రీల పేర్లను తెలుపుము?
**జ.** మాయిూ రసూలాం బీబీ, అహ్లియ బాబూ షాహ్దీన్, మున్నియానీ.

**92.** మిర్జా ఖాదియానీ ఏ మద్యమును త్రాగు చుండెను?
**జ.** ఈప్లమర్ యొక్క టానిక్వైన్

**93.** మిర్జా ఖాదియానీ ఎందు వలన పట్టు నాడాను వాడు చుండెను?
**జ.** దారపు నాడ వాడిన ముడి పడిపోవు చుండెను. దుస్తులలో మూత్ర విసర్జన జరుగు చుండెను. అందు వలన పట్టు నాడాను వాడు చుండెను.

**94.** మిర్జా ఖాదియానీ యొక్క నైట్డ్రస్ పేరేమిటి?
**జ.** గరారహ్

**95.** మిర్జా ఖాదియానీ రాత్రులలో నిద్రించు నపుడు గరారహ్‌ను ఎందుకు ధరించు చుండెను?
**జ.** మూత్ర విసర్జన చేయుటకు సౌకర్యముగా యుండుట కొరకు.

**96.** మిర్జా ఖాదియానీ ఇంటి తాళపు చెవులన్నియు చేర్చి ఎక్కడ పెట్టు చుండెను?
**జ.** నాడాతో చేర్చి కట్టు కొను చుండెను.

**97.** మిర్జా ఖాదియానీ కుటుంబీకులకు అతని రాక విషయము ఎట్లు తెలియు చుండెను?

**జ.** మిర్జా ఖాదియానీ తన తాళపు చెవుల నన్నింటిని చేర్చి తన నాడాకు కట్టుకొను చుండెను. అతను నడుచు నప్పుడు ఆ తాళపు చెవులు ఒకదానికొకటి తగిలి ఛన్‌ఛన్ అని శబ్దము చేయు చుండెను. ఈ శబ్దమును బట్టి దూరము నుండియే మిర్జా ఖాదియానీ వచ్చుచున్నట్లు ఇంటివారు తెలుసు కొను చుండిరి.

**98.** మిర్జా ఖాదియానీ చెప్పులు ఎట్లు ధరించు చుండెను?

**జ.** కుడి కాలి చెప్పు ఎడమ కాలి యందు, ఎడమ కాలి చెప్పు కుడి కాలి యందు ధరించు చుండెను.

**99.** మిర్జా ఖాదియానీ యొక్క సిరాబుడ్డి ఎలాంటిది?

**జ.** పాత పాదరక్షలతో చేయబడి యుండెను.

**100.** మిర్జా ఖాదియానీ తన కోటు బటన్లు ఎట్లు పెట్టుకొను చుండెను?

**జ.** మిర్జా ఖాదియానీ తన కోటు బటన్లను పై కాజాకు క్రింది బటనును, క్రింది కాజాకు పై బటనును పెట్టుకొను చుండెను.

**101.** మిర్జా ఖాదియానీ తలకు నూనె ఎట్లు రాసుకొను చుండెను?

**జ.** తలకు నూనె రాసుకొన్న తరువాత చేతికి తగిలియున్న నూనెను వస్త్రములకు పూసుకొని చేతులను శుభ్రము చేసుకొను చుండెను.

**102.** మిర్జా ఖాదియానీ రొట్టెను ఎట్లు తిను చుండెను?

జ. మొదట రొట్టె ముక్కను నోటిలో వేసుకొని నమిలేవాడు, తరువాత వ్రేలిని కూరలో ముంచి నాలుక పై పెట్టుకొనే వాడు.

**103.** మిర్జా ఖాదియానీ రొట్టెను తింటూ తింటూ ఏమి చేసేవాడు?

**జ.** రొట్టె తింటూనే, రొట్టెను చిన్న చిన్న ముక్కలు చేస్తూ యుండేవాడు. రొట్టె తిని లేచే సమయానికి చిన్న చిన్న ముక్కల పెద్ద కుప్ప ఏర్పడేది. తాను తిన్న దానికన్నా ఎక్కువగా వృధా చేసేవాడు.

**104.** మిర్జా ఖాదియానీ రాత్రింబగళ్ళలో ఎన్నిసార్లు మూత్ర విసర్జన చేసేవాడు?

**జ.** ఒక్కొక్కప్పుడు రాత్రింబగళ్ళలో నూరేసి సార్లు మూత్ర విసర్జనకు వెళ్ళేవాడు. "నేను సదా రోగిని" అని మిర్జా ఖాదియానీయే స్వయముగా చెప్పుకొనెను.

**105.** మిర్జా ఖాదియానీ విషయముగా మట్టి పెళ్ళలు మరియు బెల్లపు ముక్కల కథను తెలుపుము?
**జ.** మిర్జా ఖాదియానీకు మూత్రము అధికముగా వచ్చు చుండెను. కావున ఒక జేబులో మట్టి పెళ్ళలు ఉంచుకొను చుండెను. అంతేగాక అతను తీపు అధికముగా ఇష్టపడే వాడు. కావున ఇంకొక జేబులో బెల్లపు ముక్కలు ఉంచుకొను చుండెను. తరచుగా బెల్లపు ముక్కలచే మూత్ర శుద్ధి చేయు చుండెను మరియు మట్టి పెళ్ళలను నోటిలో వేసుకొను చుండెను.

**106.** మిర్జా ఖాదియానీ యొక్క కండ్లు సదా ఎట్లుండెడివి?
**జ.** మిర్జా ఖాదియానీ యొక్క కండ్లు ఎల్లప్పుడు సగము మూసుకొని యుండెడివి.

**107.** మిర్జా ఖాదియానీ ఎంత జకాత్ చెల్లించు చుండెను?
**జ.** మిర్జా ఖాదియానీ మిక్కిలి ధనవంతుడై నప్పటికి, తన జీవిత కాలములో ఎలాంటి జకాత్‌ను చెల్లించ లేదు. తన విశ్వాసమును ధనము కొరకు ఆంగ్లేయులకు అమ్మివేసి నతను జకాత్ ఎందుకు చెల్లించును.

**108.** మిర్జా ఖాదియానీ యొక్క మొదటి భార్య పేరేమిటి?
**జ.** హుర్మత్ బీబీ ఉర్ఫ్ ఫజ్జెదీమాఁ.
**109.** మిర్జా ఖాదియానీ తన మొదటి భార్య ఫజ్జెదీమాఁకు ఎందుకు విడాకులిచ్చెను?
**జ.** సరి క్రొత్త పెండ్లి కూతురు నుస్రత్ జహాఁ బేగమ్ చెప్పుట చేత.

**110.** మిర్జా ఖాదియానీకు మొదటి భార్య మూలముగా ఎంత మంది సంతానము కలిగిరి?
**జ.** మిర్జా సుల్తాన్ అహ్మద్, మరియు మిర్జా ఫజల్ అహ్మద్ అను ఇద్దరు కుమారులు కలిగిరి.

**111.** మిర్జా ఖాదియానీ మొదటి భార్య సంతానము మిర్జా ఖాదియానీ యొక్క అసత్యపు ప్రవక్తత్వమును విశ్వసించిరా లేదా?
జ. ఇద్దరు కూడ విశ్వసించ లేదు.

**112.** మిర్జా ఖాదియానీ తనను విశ్వసించని వారిని ఏమనెను?
**జ.** వేశ్యాలోలుర సంతానమని చెప్పెను.

**113.** మిర్జా ఖాదియానీ వేశ్యాలోలుడా?
**జ.** అవును. అతని మాటల ప్రకారము అతను వేశ్యాలోలుడే, అందుకే అతని ఇద్దరు కూమారులు కూడ అతనిని విశ్వసించలేదు.

**114.** మిర్జా ఖాదియానీ దాయాదుల నుండి తొలగించిన కుమారుని పేరేమి?
జ. మిర్జా సుల్తాన్ అహ్మద్.

**115.** మిర్జా ఖాదియానీ తన ఏ కుమారుని జనాజా నమాజ్‌ను ఆచరించ లేదు?
**జ.** మిర్జా ఫజలె అహ్మద్.

**116.** మిర్జా ఖాదియానీ కల్గియుండిన రెండు మానసిక వ్యాధులను తెలుపుము?
**జ.** మిరాఖ్ మరియు హిస్టీరియా.

**117.** మిర్జా ఖాదియానీ ఏ వ్యాధితో మరణించెను?
జ. కలరా వ్యాధి
**118.** మిర్జా ఖాదియానీ యొక్క నామమాత్రపు ఖలీఫాల (ప్రతినిధుల) పేర్లను తెలుపుము?
**జ.** హకీమ్ నూరుద్దీన్ భైరవి, మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్, మిర్జా నాసిర్ అహ్మద్, మిర్జా తాహిర్ అహ్మద్, మిర్జా మస్రూర్ అహ్మద్.

**119.** మిర్జా ఖాదియానీ వ్రాసిన ప్రసిద్ధమైన పుస్తకములను తెలుపుము?
**జ.** బరాహీనె అహ్మదియ, తౌజీహుల్ మరామ్, ఇజాలయె అవ్‌హామ్, కష్తీయె నూహ్.

**120.** మిర్జా ఖాదియానీ పుత్రులలో అతని జీవిత చరిత్ర వ్రాసిన వారెవరు?
**జ.** బషీర్ అహ్మద్, ఎం. ఏ., సీరతుల్ మహ్దీ పేరుతో మిర్జా ఖాదియానీ జీవిత చరిత్రను వ్రాసెను.

**121.** మిర్జా ఖాదియానీ యొక్క ప్రేలాపనలను ఎన్ని భాగములుగా సమకూర్చిరి?
**జ.** మల్ఫూజాత్ (సుభాషితముల) పేరుతో ఐదు భాగములుగా సమకూర్చిరి.

***********

# 05. మిర్జా ఖాదియానీ యొక్క అసత్యపు భవిష్యవాణి

**122.** 1893 వ సంవత్సరములో మిర్జా ఖాదియానీ ఎవరితో మునాజిర (సంవాదము) చేసెను?

**జ.** క్రీస్తు మత మునాజిర్ అబ్దుల్లాహ్ ఆథమ్‌తో. (రూహానీ ఖజాయిన్, భా. 6, పే. 83)

**123.** మునాజిర ఎన్ని రోజులుండెను?

**జ.** 15 రోజులుండెను. (రూహానీ ఖజాయిన్, భా. 6 పే. 83)

**124.** మునాజిర యొక్క ఫలితమేమి?

**జ.** మిర్జా ఖాదియానీకు సంపూర్ణ అపజయము కలిగెను.

**125.** ఓడిపోయిన తరువాత మిర్జా ఖాదియానీ ఏమి పలికెను?

**జ.** మునాజిర ఎన్ని రోజులు జరిగినదో, అన్ని నెలల లోపు అబ్దుల్లాహ్ ఆథమ్ హావియ నరకము ను చేరునని పలికెను. ఒక వేళ అతను బ్రతికి యుండిన నేను (అనగా మిర్జా ఖాదియానీ) అపద్ధము పలికిన వాడినని ఋజువగునని పలికెను. (రూహానీ ఖజాయిన్, భా. 6, పే. 291 నుండి 293 వరకు)

**126.** పై భవిష్యవాణి తేదీ ఎప్పటి నుండి ఎప్పటి వరకుండినది?

**జ.** 5.6.1893 నుండి 5.9.1894 వరకు అనగా మొత్తము 15 నెలలు. (రూహానీ ఖజాయిన్, భా. 6, పే. 292)

**127.** 5.9.1894 న ఏమైనది? అబ్దుల్లాహ్ ఆథమ్ మరణించెనా?

**జ.** లేదు. 5.9.1894 న అబ్దుల్లాహ్ ఆథమ్ మరణించ లేదు కదా అతని వెంట్రుక కూడ వంకర పోలేదు. దాని తరువాత కూడ అతను బ్రతికి యుండెను.

**128.** భవిష్యపు పలుకులు అపద్ధమని నిరూపింప బడిన తరువాత క్రిస్టియన్లు ఏమి చేసిరి?

**జ.** గొప్ప ఉత్సవమును జరుపు కొనిరి. తమ ఫాదిరి అబ్దుల్లాహ్ అథమ్‌ను ఏనుగు పై కూర్చోబెట్టి విజయమును చాటుచు ఉరేగించిరి. మిర్జా ఖాదియానీ యొక్క బొమ్మను తయారు చేసి (కృతిమ) ఉరి వేసిరి. మరియు మిర్జా ఖాదియానీ

యొక్క బొమ్మను కాల్చిరి.

**129.** ఫాదిరి అబ్దుల్లాహ్ ఆథమ్‌ను చంపుట కొరకు మిర్జా ఖాదియానీ ఎవరితో చేతబడి చేయించెను?

**జ.** అబ్దుల్లాహ్ సన్‌వరి మరియు మియా హామిద్ అలి తో. (సీరతుల్ మెహ్‌దీ,భా. 1,పే. 178)

**130.** ఏ చేతబడి చేయించెను?

**జ.** ఆ ఇద్దరి చేత రాత్రంతయు చెనగలపై చిన్న జప మంత్రమును చదివించెను

**131.** శనగలపై జప మంత్రము చదివించి మిర్జా ఖాదియానీ ఏమి చేసెను?

**జ.** జప మంత్రము చదివిన శనగలను పాడుపడిన బావిలో వేసి, వెనకకు తిరిగి చూడకుండ వేగముగా రమ్మని జప మంత్రము చదివిన తన శిష్యులతో మిర్జా ఖాదియానీ పలికెను. (సీరతుల్ మెహ్‌దీ,భా. 1,పే. 178)

**132.** 1894 వ సంవత్సరము, సెప్టంబరు నెల, 5 వ తేదీన మిర్జా ఖాదియానీ ఇంటి పరిస్థితి ఏమిటి?

**జ.** 1894 వ సంవత్సరము, సెప్టంబరు నెల, 5 వ తేదీన, "నేను ముహర్రమ్ నెలలో కూడ ఇంతటి దుఃఖమును చూడలేదని" మిర్జా ఖాదియానీ యొక్క పుత్రుడు బషీరుద్దీన్ మహ్‌మూద్ పలికెను. (అఖ్‌బార్ అల్‌ఫజ్ల్,20, జూలై, 1965)

**133.** 1894 వ సంవత్సరము, సెప్టంబరు నెల, 5 వ తేదీన, మిర్జా ఖాదియానీ ఇంటి యందు ఎవరు సమావేశమైరి? మరియు ఏమి చేయు చుండిరి?

**జ.** యువకులు సమావేశమైరి. మిర్జా ఖాదియానీ దుఆలో నిమగ్నమై యుండెను. యువకులు ఏడ్చుచు బాదుకొనుచు శోకమును ప్రదర్శించు చుండిరి. వాళ్ళ ఏడ్పుల అరుపులు 100 గజాల వరకు వినబడు చుండెను.

**134.** 1894 వ సంవత్సరము, సెప్టంబరు నెల, 5 వ తేదీన, అసలు ఎవరి ఇంట ఏడ్పులు మరియు శోక ప్రటన జరుగ వలసి యుండినది?

**జ.** అబ్దుల్లాహ్ ఆథమ్ ఇంట.

**135.** మిర్జా ఖాదియానీ దివ్య సంబంధమైన పెండ్లి అని ఏ కన్యతో వివాహము

చేసికొనుట కొరకు గట్టి కృషి చేసెను?
**జ.** ముహమ్మదీ బేగం.

**136.** ముహమ్మదీ బేగం ఎవరు?
**జ.** మిర్జా ఖాదియానీ యొక్క దగ్గరి బంధువు మిర్జా అహ్మద్ బేగ్ యొక్క కుమార్తె. (మజ్మూఅయె ఇష్తెహారాత్, భా 1, పే. 157)

**137.** వివాహ ప్రయత్న సమయమున మిర్జా ఖాదియానీ మరియు ముహమ్మదీ బేగమ్ వయస్సు ఎంత యుండినది?
**జ.** మిర్జా ఖాదియానీ పలుకులను బట్టి వివాహ ప్రయత్న సమయమున మిర్జా ఖాదియానీ వయస్సు 48 సంవత్సరములు, మరియు ముహమ్మదీ బేగమ్ వయస్సు 9 సంవత్సరములుండినది. (మజ్మూఅ ఇష్తెహారాత్, 160)

**138.** మిర్జా అహ్మద్ బేగ్ తన కూతురును ఇచ్చి పెండ్లి చేయుటకు నిరాకరించి నప్పుడు, మిర్జా ఖాదియానీ ఏమి పలికెను?
**జ.** మిర్జా ఖాదియానీ మొదట్లో మిర్జా అహ్మద్‌ను బెదిరించెను. అయినను అతను అంగీకరించ లేదు. తరువాత అతనిని పొగిడెను, వేడుకొనెను. అయినప్పటికి ముహమ్మదీ బేగమ్ యొక్క తండ్రి అంగీకరించ లేదు. (మజ్మూఅయె ఇష్తెహారాత్, భా 1, పే. 157)

**139.** ముహమ్మదీ బేగమ్ యొక్క వివాహము మిర్జా ఖాదియానీ తో జరిగినదా లేక ఇతరులతో జరిగినదా?
**జ.** ముహమ్మదీ బేగమ్ యొక్క తండ్రి తన కూతురు యొక్క పెండ్లి మిర్జా సుల్తాన్ ముహమ్మద్‌తో జరిపించెను. (తబ్లీగీ రిసాలాత్, భా. 2, పే. 9)

**140.** ముహమ్మదీ బేగమ్‌తో వివాహము కానందున ఆవిడ తండ్రి మరియు భర్తను గురించి మిర్జా ఖాదియానీ ఏమని భవిష్యవాణి పలికెను?
**జ.** ముహమ్మదీ బేగమ్ యొక్క భర్త మిర్జా సుల్తాన్ ముహమ్మద్ రెండున్నర సంవత్సరములలోపు, మరియు ఆవిడ తండ్రి మిర్జా అహ్మద్ బేగ్ మూడు సంవత్సరములలోపు మరణించెదరని మిర్జా ఖాదియానీ భవిష్యవాణి తెలిపెను.

(తజ్కిరహ్, పే. 158)

**141.** ముహమ్మదీ బేగమ్ యొక్క భర్త విషయముగా మిర్జా ఖాదియానీ యొక్క భవిష్యవాణి ఏమైనది?
**జ.** ముహమ్మదీ బేగమ్‌తో వివాహము కాలేదనే బాధతో అపద్ధపు మిర్జా ఖాదియానీ1908 వ సంవత్సరములో మరణించెను. కానీ ముహమ్మదీ బేగమ్ భర్త మిర్జా సుల్తాన్ 1948 సంవత్సరములో మరణించెను. (సీరతుల్ మహ్దీ,భా. 1,పే. 9)

**142.** ముహమ్మదీ బేగమ్ ఎప్పటి వరకు జీవించి యుండెను?
**జ.** 1966 వ సంవత్సరము, నవంబరు నెల, 19 వ తేదీన పాకిస్థాన్ లోని లాహోర్ నందు ముస్లిముగా మరణమును పొందెను. (రద్దె ఖాదియానియత్ కె జ్రరీన్ ఉసూల్, పే. 105)

**143.** మౌలానా సనాఉల్లాహ్ అమృత్‌సరీ (రహ్మతుల్లాహ్ అలైహ్) ను ఎరుగుదురా?
**జ.** మౌలానా సనాఉల్లాహ్ అమృత్‌సరీ (రహ్మతుల్లాహ్ అలైహ్) ఇస్లామ్ మత విద్వాంసులు మరియు ప్రఖ్యాత మునాజిర చేయువారు.

**144.** మౌలానా సనాఉల్లాహ్ అమృత్‌సరీ (రహ్మతుల్లాహ్ అలైహ్) గారు ఎవరి శిష్యులు?
**జ.** హజ్రత్ షేకుల్ హింద్ మౌలానా మహ్మూదుల్ హసన్ దేవ్‌బందీ (రహ్మతుల్లాహ్ అలైహ్) గారి శిష్యులు.

**145.** మౌలానా సనాఉల్లాహ్ అమృత్‌సరీ (రహ్మతుల్లాహ్ అలైహ్) ఎవరితో మునాజిర చేసియుండిరి?
**జ.** అపద్ధపు ప్రవక్త, కృత్రిమ మసీహ్ ఐన మిర్జా గులామ్‌అహ్మద్ ఖాదియానీతో.

**146.** మిర్జా ఖాదియానీకు మౌలానా సనాఉల్లాహ్ అమృత్‌సరీ (రహ్మతుల్లాహ్ అలైహ్) వలన ఇబ్బంది కలుగుటచే ఏమని దుఆ చేసెను?
**జ.** మిర్జా ఖాదియానీ అల్లాహుతఆలా యొక్క దర్బారులో ఇట్లు దుఆ చేసెను: ఓ అల్లాహ్! నేను నీ దర్బారు నందు ప్రార్థన చేయుచు వేడుకొను చున్నాను. నాకు మరియు సనాఉల్లాహ్ మధ్య సక్రమమైన తీర్పును చేయుము. నీకు అపద్ధాలకోరు, మోసగాడని తోచిన వానికి మరణముతో సమానముగా బాధనిచ్చి

సత్యసంధుని జీవితములోనే మరణము నిమ్ము. (మజ్మూఅయె ఇష్తెహారాత్, భా 3, పే. 158 – 579)

**147.** మౌలానా సనాఉల్లాహ్ అమృత్‌సరీ (రహ్మతుల్లాహ్ అలైహ్) మరియు తన మధ్య సక్రమమైన తీర్పు కొరకు మిర్జా ఖాదియానీ దుఆ చేసిన తరువాత ఏమైనది?

**జ.** దుఆ తరువాత సరిగ్గా ఒక సంవత్సరము, ఒక నెల, పదునొకండు రోజుల తరువాత 1908 వ సంవత్సరము, మే నెల, 26 వ తేదీన మిర్జా ఖాదియానీ కలరా వ్యాధితో పాకిస్థాన్ లోని లాహోర్‌లో మరణించెను. (సీరతుల్ మహ్‌దీ, భా. 1, పే. 11)

**148.** మిర్జా ఖాదియానీ కోరుకున్న మరణము పొందిన తరువాత మౌలానా సనాఉల్లాహ్ అమృత్‌సరీ (రహ్మతుల్లాహ్ అలైహ్) ఎంత కాలము జీవించి యుండిరి?

**జ.** ఖాదియానీయులను ఎగతాళిచేయుచు, మిర్జా అసత్యవాదియని నిరూపించుచు, సనాఉల్లాహ్ అమృత్‌సరీ (రహ్మతుల్లాహ్ అలైహ్) ఆ తరువాత 40 సంవత్సరముల వరకు బ్రతికి యుండిరి. (రద్దె ఖాదియానియత కే జర్రీన్ ఉసూల్, పే. 105)

**149.** మిర్జా ఖాదియానీ తను చనిపోవు స్థలమును గూర్చి చెప్పిన భవిష్య వాణిని తెలుపుము?

**జ.** తాను మక్కా నగరమున లేక మదీన నగరమున మరణింతునని మిర్జా ఖాదియానీ భవిష్యవాణిలో తెలిపి యుండెను. (తజ్‌కిరహ్, పే. 13, 503, జనవరి, 1906)

**150.** మిర్జా ఖాదియానీ తాను భవిష్య వాణిలో తెలిపిన విధముగా మరణించెనా?

**జ.** లేదు, లాహోర్‌లో మరణించెను. ఖాదియాన్‌లో అతని సమాధి యున్నది. (సీరతుల్ మహ్‌దీ, భా. 1, పే. 16)

************

## 06. మిర్జా ఖాదియానీ యొక్క అసత్యపు పలుకులు

మిర్జా ఖాదియానీ యొక్క చరిత్రను పరిశీలించిన, ప్రతి పేజీ, ప్రతి పని, ప్రతి విషయమును, తాను అసత్యవాది అన్న విషయము సూర్య కాంతి కన్నను స్పష్టముగా తెలియు చున్నది. మొదట మిర్జా ఖాదియానీ అసత్యమును గురించి పలికిన పలుకులను చదివి అతను ఎలాంటి వాడన్నది మీరే నిర్ణయించుదు.

**మిర్జా ఖాదియానీ ఇట్లు పలికి యుండెను:**

**01.** అపద్ధము చెప్పుట ధర్మ భ్రష్టత కన్నను నికృష్టమైన పని. (రూహానీఖజాయిన్, భా. 17/56)

**02.** అపద్ధము చెప్పుట కన్నను నికృష్టమైనది ప్రపంచములో ఇంకొకటి లేదు. (రూహానీ ఖజాయిన్, భా. 22, పే. 459)

**03.** అపద్ధముచెప్పుట, మలముతినుటతో సమానము. (రూహానీఖజాయిన్,భా. 22/215)

**04.** లంజ సంతానము అనగా నీచులు కూడ అపద్ధము చెప్పుటకు సిగ్గుపడుదురు. (రూహానీ ఖజాయిన్, భా. 2, పే. 356)

ఇవి యన్నియు అపద్ధము చెప్పుటను గూర్చి మిర్జా ఖాదియానీ పలికిన పలుకులు. మిర్జా ఖాదియానీ, తాను పన్నిన (వేసిన) వలలో తానే ఎట్లు చిక్కుకొనెనో ఇప్పుడు చూడండి:

**151.** మిర్జా ఖాదియానీ మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి తండ్రి మరణమును గూర్చి ఏమి పలికెను?

**జ.** "చరిత్రను పరిశీలించండి, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు అనాధ. అతను జన్మించిన కొన్ని రోజులకు ఆయన తండ్రి మరణించెను." అని మిర్జా ఖాదియానీ పలికెను. మిర్జా ఖాదియానీ యొక్క ఈ పలుకులు పూర్తిగా అపద్ధమై యున్నవి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి తండ్రి, అతని పుట్టుకకు పూర్వమే మరణించెను. కావున మనకు తెలియునదేమనగా, మిర్జా ఖాదియానీ కేవలము అపద్ధములు చెప్పువాడే కాదు మూర్ఖుడు కూడ అని తెలియు చున్నది.

**152.** మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి పుత్ర సంతానమును గూర్చి మిర్జా ఖాదియానీ యొక్క అపద్ధపు పలుకులను తెలుపుము?

**జ.** "మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారికి 11 మంది పుత్రులు జన్మించిరి. వారందరు కూడ మరణించిరి. ఈ విషయము చరిత్రకారులు ఎరుంగుదురు" అని మిర్జా ఖాదియానీ పలికెను. (ఖజాయిన్, భా.23, పే.299)

మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి పుత్రులు పుత్రికలు అందరు కలిసినను, 11 మంది లేరు. కావున ఈ ప్రకటన కూడ మిర్జా ఖాదియానీ అపద్ధములు చెప్పువాడనుటకు మరియు మూర్ఖుడనుటకు నిదర్శనమై యున్నది.

**153.** మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి పుత్రికల సంఖ్యను గూర్చి మిర్జా ఖాదియానీ ఏమి పలికెను?

**జ.** "మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారికి 12 మంది పుత్రికలు జన్మించిరి. కాని ఎప్పుడును తనకు పుత్రులు ఎందుకు కలుగ లేదు అని ప్రవక్తగారు పలుక లేదు" అని మిర్జా ఖాదియానీ పలికెను. (మల్ఫూజాతె మీర్జా, భా.6, పే. 57)

ఇది కూడ పచ్చి అపద్ధమే. "మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారికి నలుగురు పుత్రికలే జన్మించిరి. 12 మంది కాదు.

**154.** హజ్రత్ ఏసుక్రీస్తు మరణ విషయముగా మిర్జా ఖాదియానీ ఎన్ని అపద్ధములు పలికెను?

**జ.** హజ్రత్ ఏసుక్రీస్తు మరణ విషయముగా మిర్జా ఖాదియానీ 3 అపద్ధములు పలికెను. **01.** ఏసుక్రీస్తు తన గ్రామము గలీల్ లో మరణించెనను విషయము యదార్థమై యున్నది. (రూహానీ ఖజాయిన్, భా.3, పే.353)

**02.** అటు తరువాత మసీహ్ ఆ ప్రాంతము నుండి రహస్యముగా కశ్మీర్‌కు పారిపోయి, అచటనే మరణించెను. (రూహానీ ఖజాయిన్, భా.19, పే.57)

**03.** ఏసుక్రీస్తు కూడ మరణించిరను విషయము నమ్మవలసి యున్నది. కారణ మేమనగా ఆయన గారి సమాధి షామ్ దేశపు ఒక పట్టణము నందు కలదు. (రూహానీ ఖజాయిన్, భా.8, పే.296)

***********

## 07. మిర్జా ఖాదియానీ యొక్క పరస్పర విరుద్ధమైనపలుకులు

**155.** అల్లాహు తఆలా విషయముగా మిర్జా చెప్పిన పరస్పర విరుద్ధమైన పలుకులను రెండింటిని తెలుపుము?

**జ. 1. మొదటి పలుకులు :** ఖుదా (అల్లాహ్) ఎల్లవేళల కార్యములలో నిమగ్నమై యుండును. వృధాగా యుండడు. ఎల్లప్పుడు ఖాలిఖ్ (సృష్టించువాడు), ఎల్లప్పుడు రాజిఖ్ (ఆహారాదులను సమకూర్చువాడు), ఎల్లప్పుడు రబ్ (పోషించువాడు), ఎల్లప్పుడు రహ్మాన్ (అమితముగా కరుణించువాడు), రహీమ్ (మిక్కిలి దయ చూపువాడు) గా యున్నాడు, మరియు యుండును.

**2. తరువాతి పలుకులు :** ఎవరి ఖుదా క్రొత్తవాడో, ఎవరి విశ్వాసము క్రొత్తదో, ఎవరి గుర్తులు క్రొత్తవో వారికే క్రొత్త జీవితము లభించును. (తర్యాఖిల్ ఖులూబ్, రూహానీ ఖజాయిన్, భా. 15, పే. 497)

ఖాదియానీయులకు క్రొత్త ఖుదా శుభప్రద మగుగాక. పై పలుకులను బట్టి తెలియునదేమనగా మిర్జా ఖాదియానీకి ఈ క్రొత్త ఖుదాయే దివ్యవాణిని పంపు చుండెను, అప్పుడప్పుడు పురుషత్వమును కూడ చూపు చుండెను.

**156.** ప్రవక్తత్వము అంతమగుట మరియు ప్రవక్తత్వము కొనసాగుటను గూర్చి మిర్జా ఖాదియానీ చెప్పిన పరస్పర విరుద్ధ విషయములను రెండింటిని తెలుపుము?

**జ. 01.** నేను ప్రవక్తత్వమును ప్రకటించుకొను వాడను కాను. కానీ ప్రవక్తత్వమును గూర్చి ఇటువంటి ప్రకటన చేయువాడిని ఇస్లామ్ పరిధిని దాటిపోయిన వారని భావించు చున్నాను. (రూహానీ ఖజాయిన్, భా. 18, పే. 212 బహవాల ఖాదియానియత్ కే దో చెహ్రే)

**02.** ఇప్పుడు ముహమ్మద్ తరువాత ప్రవక్తత్వము అంతమై పోయినది. ధర్మశాస్త్రముతో కూడిన ప్రవక్త ఎవ్వరును రాలేరు. కానీ ధర్మశాస్త్రము లేకుండ ప్రవక్త రాగలడు. అతను పూర్వపు ప్రవక్త యొక్క అనుచరుడై యుండును. కాబట్టి నేను పూర్వపు ప్రవక్త యొక్క అనుచరుడను, మరియు ప్రవక్తను కూడ. (రూహానీ ఖజాయిన్, భా. 20, పే. 412)

**157.** దివ్య వాణి అంతమగుట, కొనసాగుటను గూర్చి మిర్జా ఖాదియానీ చెప్పిన అన్యోన్య విరుద్ధ విషయములను రెండింటిని తెలుపుము?

**జ. 1. మొదటి పలుకులు :** ఓ మానవులారా ! ముస్లిముల వంశమునకు

చెందిన వారా ! ఖుర్ఆన్ యొక్క శత్రువులు కాకండి. మరియు అంతిమ ప్రవక్త తరువాత క్రొత్త ప్రవక్తత్వమును కొనసాగించ కండి. మరియు ప్రళయ దినాన మీరు ఏ ఖుదా (అల్లాహ్) ఎదుట హాజరు పరుపబడుదురో, ఆ ఖుదాకు భయపడుము. (రూహానీ ఖజాయిన్, భా.4, పే.335)

**2. తరువాతి పలుకులు :** తౌరాత్, ఇన్జీల్, మరియు ఖుర్ఆన్ పై ఎంతటి నమ్మకము కలదో, అంతటి నమ్మకము నాకు, నాపై అవతరించు దివ్యవాణిపై కూడ కలదు. (రూహానీ ఖజాయిన్, భా.4, పే.313)

**158.** ప్రవక్తపై దివ్యవాణి అవతరించుటను గూర్చి మిర్జా ఖాదియానీ చెప్పిన పరస్పర విరుద్ధ విషయములను రెండింటిని తెలుపుము?

**జ. 1. మొదటి పలుకులు :** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి ప్రయత్న లోపము కూడ దివ్యవాణి లోపమే అయి యున్నది. (అల్లాహ్ శరణు) (రూహానీ ఖజాయిన్, భా.5, పే.353)

**2. తరువాతి పలుకులు :** అల్లాహ్ యొక్క దివ్యవాణి యందు లోపముండదు. కానీ ధర్మశాస్త్ర ప్రకారము లేకుండిన, అది ప్రవక్త అర్థము చేసికొనుట యందు జరిగిన లోపమయి యుండును. (అల్లాహ్ శరణు) (హఖీఖతుల్ వహీ, రూహానీ ఖజాయిన్, భా.22, పే.573)

**159.** మన ప్రవక్త అనుచరుల (సహాబాల) విషయముగా మిర్జా ఖాదియానీ యొక్క పరస్పర విరుద్ధమైన పలుకులను తెలుపుము?

**జ. 1. మొదటి పలుకులు :** పవిత్రమైన మన ప్రవక్త అనుచర (సహాబాల) సమూహమును గూర్చి పవిత్రమైన ఖుర్ఆన్‌లో అనేక చోట్ల పొగడబడి యున్నది. (మల్ఫూజాత్, భా.1, పే. 43)

**2. తరువాతి పలుకులు :** వాస్తవమేమనగా ఇబ్నె మస్వూద్ (రజి.) (సహాబా) ఒక సామాన్యమైన వ్యక్తి. (రూహానీ ఖజాయిన్, భా.19, పే.127)

**160.** మిర్జా ఖాదియానీ హజ్రత్ ఏసు ప్రవక్త గారి తండ్రి ఉన్నారని లేరని పరస్పర విరుద్ధ ముగా పలికిన రెండు విషయములను తెలుపుము?

**జ. 1. మొదటి పలుకులు :** హజ్రత్ మసీహ్ ఇబ్నె మర్యమ్ (మర్యమ్ కుమారుడు మసీహ్) తన తండ్రి యూసుఫ్ గారితో వడ్రంగపు పని చేయు చుండెను. (రూహానీ ఖజాయిన్, భా.3 పే.254)

**2. తరువాతి పలుకులు :** ఖుదా మసీహ్‌ను తండ్రి లేకుండా పుట్టించెను. (అల్ బుష్‌రా, భా. 2, పే. 68)

**161.** మిర్జా ఖాదియానీ హజ్రత్ ఏసు ప్రవక్త గారి అవతరణ గూర్చి పరస్పర విరుద్ధముగా పలికిన రెండు విషయములను తెలుపుము?

**జ. 1. మొదటి పలుకులు :** హిజ్రీ 13 వ శతాబ్దపు చివరిలో మసీహ్ మరల వచ్చుటను గూర్చి ఉలమాలందరు ఏకాభిప్రాయముతో నున్నారు. (రూహానీ ఖజాయిన్, భా.3, పే.189)

**2. తరువాతి పలుకులు :** మసీహ్ మరల వచ్చి అడవులలో పందులను వేటాడునను హదీస్‌ను ఉలమాలు ఋజువు చేయగలరా? (రూహానీ ఖజాయిన్, భా.3, పే.326)

**162.** ప్రవక్తల భవిష్యత్ జ్ఞానమును గూర్చి మిర్జా ఖాదియానీ పరస్పర విరుద్ధముగా పలికిన రెండు విషయములను తెలుపుము?

**జ. 1. మొదటి పలుకులు :** ప్రవక్తల యొక్క భవిష్యత్ జ్ఞానము అపద్ధమగు అవకాశము లేదు. (రూహానీ ఖజాయిన్, భా.19, పే.5)

**2. తరువాతి పలుకులు :** ఏసుక్రీస్తు భవిష్యత్తును గూర్చి తెలిపిన మూడు విషయములు జరుగలేదని, అపద్ధమైనవని ఎవరి ముందు బాధపడెదరు. ఈ రోజులలో ఎవరు ఆ చిక్కును విడదీయ గలరు? (రూహానీ ఖజాయిన్, భా.19, పే.121)

**163.** ప్రవక్తలను అవమాన పరచు విధముగా మిర్జా ఖాదియానీ యొక్క రెండు నాలుకల ధోరణిని వివరించుము?

**జ. 1. మొదటి పలుకులు :** ఇస్లామ్‌లో ఏ ప్రవక్తనైనను అగౌరవ పరచుట కుఫ్ర్ (మార్గభ్రష్టత) అగును. ప్రవక్తలందరిని గౌరవించుట తప్పనిసరి అయి యున్నది. (రూహానీ ఖజాయిన్, భా.23, పే.390)

**2. తరువాతి పలుకులు :** ఈ ప్రవక్త అనుచరులలో యూసుఫ్ అనగా నేను ఇస్రాయీల్ వంశపు యూసుఫ్ కన్నా గొప్పవాడను. ఎందువలననగా నేను కారాగారపు దుఆ చేసి కూడ కారాగారము నుండి రక్షింప బడితిని. కానీ యాఖూబ్ కుమారుడైన యూసుఫ్ కారాగారములో బంధింప బడెను. (రూహానీ ఖజాయిన్, భా.21 పే.390)

************

## 08. అల్లాహు తఆలా విషయముగా ఖాదియానీ యొక్క అవిధేయపు రచనలు

**164.** మిర్జా ఖాదియానీ తాను భగవంతుడని కూడ పేర్కొనెనా?

**జ.** ఔను. "నేనే భగవంతుడనని కలలో చూచితిని. నేను దానిని విశ్వసించు చున్నాను" అని మిర్జా ఖాదియానీ పలికెను. (రూహానీ ఖజాయిన్, భా.5, పే.564)

**165.** ఖాజీ యార్ ముహమ్మద్ ఖాదియానీ అల్లాహు తఆలా యొక్క అవిధేయత విషయముగా మిర్జా ఖాదియానీ యొక్క ఏ పలుకులను తెలిపెను?

**జ.** హజ్రత్ మసీహ్ మౌవూద్ (మిర్జా) ఒక సందర్భమున తన పరిస్థితి ఇట్లు తెలిపెను: "ఒకప్పుడు దివ్య చూపు తనను ఆవరించినది. అప్పుడు తాను స్త్రీ అయినట్లు భావన కలిగెను. అల్లాహు తఆలా పురుషత్వపు శక్తిని బయలు పరచెను." (ఇస్లామీ ఖుర్బానీ ట్రాక్ట్ నం. 34)

**166.** మిర్జా ఖాదియానీ అల్లాహ్‌పై దొంగతనము మోపిన పలుకులను తెలుపుము?

**జ.** అణువణువు తన అధీనములో కలిగిన అల్లాహ్‌ను తప్పించుకొని మానవుడు ఎక్కడికి పరుగెత్త గలడు. నేను దొంగ వలె దాగి యున్నాను అని అతను (అల్లాహ్) తెలియ జేయు చున్నాడు. (రూహానీ ఖజాయిన్, భా.20, పే.396)

**167.** పవిత్రమైన ఖుర్ఆన్‌లో "నిద్ర గానీ తూగు గానీ రాదు" అని తెలుపబడి యున్నది. దానికి విరుద్ధముగా మిర్జా ఖాదియానీ ఏమి పలికెను?

**జ.** అల్లాహు తఆలా మిర్జా ఖాదియానీతో ఇట్లు పలికెను: "నేను నమాజ్ చదివెదను, ఉపవాస ముండెదను, మేల్కొని యుందును, నిద్రించెదను". (నవూజు బిల్లాహ్) (అల్ బష్రా, భా. 2, పే. 79)

**168.** అల్లాహు తఆలా సంతాన రహితుడై పవిత్రుడై యున్నాడు. దీనికి విరుద్ధముగా మిర్జా ఖాదియానీ ఏమి పలికెను?

**జ.** అల్లాహు తఆలా నాతో ఇట్లు పలికెనని మిర్జా ఖాదియానీ తెలిపెను: "నీవు నాచెంత నా సంతానముతో సమానము". (రూహానీ ఖజాయిన్, భా.17, పే.452)

***********

## 09. హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు విషయముగా

**169.** ఖాదియనీయుల చెంత మిర్జా ఖాదియానీ యొక్క స్థానమేమిటి?
**జ.** అల్లాహ్ యొక్క నబీ మరియు రసూల్ (నఊజు బిల్లాహ్)

**170.** ఖాదియనీయులు మిర్జా ఖాదియానీ యొక్క భార్యను ఏమనేవారు?
**జ.** ఉమ్ముల్ మోత్‌మినీన్. (నఊజు బిల్లాహ్)

**171.** ఖాదియనీయులు మిర్జా ఖాదియానీ యొక్క కుమార్తెను ఏమనేవారు?
**జ.** సయ్యిదతున్నిసా (స్త్రీల సర్దారు).

**172.** ఖాదియనీయులు మిర్జా ఖాదియానీ యొక్క మాటలను ఏమనేవారు?
**జ.** అహాదీస్

**173.** ఖాదియనీయులు మిర్జా ఖాదియానీ యొక్క వంశమును ఏమనేవారు?
**జ.** అహ్‌లె బైత్.

**174.** ఖాదియనీయులు కలిమా చదివి నప్పుడు ముహమ్మద్ రసూలుల్లాహ్ స్థానమున ఎవరిని పేర్కొనే వారు?
**జ.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీని. ఎందు వలన ననగా, "మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఇస్లామ్ ప్రచారము కొరకు ఈ లోకమునకు మరల మిర్జా ఖాదియానీ రూపములో వచ్చి యున్నారు." అని ఖాదియానీయుల విశ్వాసము.(నఊజు బిల్లాహ్)

**175.** ఖాదియానీయుల అభిప్రాయము ప్రకారము మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ మరియు మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఒకరేనా లేక వేరువేరు వ్యక్తులా?
**జ.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ ఇట్లు పలుకు చుండెను: నా ఉనికి (జీవము, శరీరము) ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ఉనికియై యున్నది. ఎవడైతే నన్ను ముస్తఫాను వేరువేరుగా భావించెనో, వాడు నన్ను గుర్తించ లేదు, నన్ను చూడ లేదు."(రూహానీ ఖజాయిన్, భా. 16, పే. 258-259)

**176.** వేరు కలిమా చదువుటను గురించి ప్రస్తావించిన మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ ఏమి పలికేవాడు?

**జ.** "ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి స్థానములో వేరొకరు వచ్చి యుండిన క్రొత్త కలిమా యొక్క అవసర ముండెడిది. కానీ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారే మరల వచ్చినప్పుడు వేరు కలిమా పఠించ వలసిన అవసర మేమున్నది." అని ఖాదియానీ పలికేవాడు. (కలిమతుల్ ఫస్ల్/156)

**177.** ఖాదియానీయులు మిర్జా ఖాదియానీని నిజమైన ముహమ్మద్ అని అభిప్రాయ పడుచున్నారా?

**జ.** ఔను. ఖాదియానీయుల అభిప్రాయము ప్రకారము "మసీహ్ మౌవూద్ (మిర్జా ఖాదియానీ) నిజముగా ముహమ్మద్ అయి యున్నారు. మిర్జా ఖాదియానీ మరియు ముహమ్మద్‌లో పేరులో గానీ, పనిలో గానీ, స్థానములో గానీ ఎటువంటి వ్యత్యాసము, తేడా లేదు."

**178.** మిర్జా ఖాదియానీ దర్బారులోని కవీశ్వరుడైన ఖాజీ అక్మల్ ఖాదియానీ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్‌ను కించ పరచుచు చెప్పిన కవిత్వమును తెలుపుము?

**జ.** ఆయన కవిత్వపు సారాంశము: "ముహమ్మద్ మరల దిగి వచ్చిరి మన లోనికి, తన ఔన్నత్యములో పురోభివృద్ధి పొంది యున్నారు, ముహమ్మద్‌ను చూడ దలచిన వాడు ఖాదియానీయులలో గులామ్ అహ్మద్ ఖాదియానీని చూడుడు". (అక్బారె బదరెఖాదియాన్, 25.10.1906)

**179.** ఖాదియానీయులు, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మరల వచ్చెదరను (ఆగమనముపై) నమ్మకమును కలిగి యున్నారా?

**జ.** అవును. మిర్జా ఖాదియానీ యొక్క కుమారుడు ఇట్లు పలికెను: "ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇహలోకములో మరల వచ్చు వాగ్దానము చేసిరి. అది మసీహ్ మౌవూద్ మరియు మహ్‌దీ మౌవూద్ (మిర్జా ఖాదియానీ) యొక్క రాకతో పూర్తి యైనది. ఎలాగైతే మోత్‌మిన్‌లు ఇతర విషయాలను విశ్వసించుట విధియై యున్నదో, అట్లే దీనిని కూడ విశ్వసించుట విధియై

యున్నది."

**180.** ఖుర్‌ఆన్ మరియు హదీసులలో ఎక్కడైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మరల వచ్చెదరని యున్నదా?
**జ.** లేదు. ప్రవక్తగారు మరల వస్తారను నమ్మకము గలవారు ఇస్లామ్ నుండి బహిష్కరింప బడుదురు.

**181.** మీర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ తనను తాను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ అని ప్రకటించు కొనిన పలుకులను తెలుపుము?
**జ.** "నేను ముహమ్మద్, అహ్మద్, మరియు ముస్తఫాను." (రూహానీ ఖజాయిన్, భా. 16, పే. 258)

**182.** ఖుర్‌ఆన్ లోని ఏ సూక్తి మూలముగా మిర్జా ఖాదియానీ తనను తాను ముహమ్మద్ సల్లల్లాహుఅలైహి వసల్లమ్ అని ఋజువు చేయుటకు ప్రయత్నించెను?
**జ.** పవిత్రమైన ఖుర్‌ఆన్ లోని సూరయె ఫతహ్ ద్వారా. "ఈ దివ్యవాణి యందు నా పేరు ముహమ్మద్ అనియు రసూల్ అనియు పెట్టబడినదని" మిర్జా ఖాదియానీ తెలిపెను. (రూహానీ ఖజాయిన్, భా. 18, పే. 207)

**183.** మిర్జా బషీరుద్దీన్ మహ్‌మూద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ను అగౌరవ పరచిన పలుకులను తెలుపుము?
**జ.** "ప్రతి మనిషి పురోభివృద్ధిని సాధించ గలడు, పెద్దపెద్ద హోదాలు పొందగలడు, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి కన్నా ఉన్నత స్థానమును పొంద గలడు." (అఖ్‌బార్ అల్ ఫజ్‌ల్, నం. 5, భా. 10, తేది: 17. 7. 1922)

**184.** ముస్లిమ్‌లు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని రసూలె మదనీ అందురు. దానికి ప్రతిగా ఖాదియానీయులు మిర్జాను ఏమని పిలుతురు?
**జ.** రసూలె ఖదనీ.

**185.** మిర్జా ఖాదియానీ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిపై ఏ విషయముగా నింద మోపెను?

**జ.** క్రైస్తవులు తయారు చేసిన పనీరు (జున్ను) లో పంది కొవ్వు యున్నదని తెలిసి కూడ, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మరియు అతని అనుచరులు క్రైస్తవులు తయారు చేసిన పనీరు (జున్ను) ను తినుచుండిరని నిందను మోపెను. (అల్ ఫజ్లె ఖాదియాన్, 22.2.1924)

**186.** మిర్జా ఖాదియానీ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిపై ఏ పని పూర్తిచేయలేదని నింద మోపెను?

**జ.** మిర్జా ఖాదియానీ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మత ప్రచారమును పూర్తి చేయలేదను నింద మోపెను. దానిని నేను పూర్తి చేసితినని పలికెను. (రూహానీ ఖజాయిన్, భా. 17, పే. 263)

**187.** ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి హదీసుపై మిర్జా ఖాదియానీ మోపిన నిందను తెలుపుము?

**జ.** "ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి హదీసు, నాపై అవతరించిన దివ్య సందేశము కన్నా గొప్పది కాదని" మిర్జా ఖాదియానీ పలికెను. (రూహానీ ఖజాయిన్, భా. 19, పే. 140)

************

## 10. ప్రవక్తల విషయముగా

**188.** బషీరుద్దీన్ మహ్మూద్ ఏ విధముగా మిర్జా ఖాదియానీను ఆదమ్ అలైహిస్సలామ్ అని నిరూపించెను?

**జ.** మొదటి ఆదమ్ నికాహ్ (పెండ్లి) తరువాత స్వర్గము నుండి దింపివేయ బడెను. కానీ ఈ కాలపు ఆదమ్ (మిర్జా ఖాదియానీ) కొరకు నికాహ్ స్వర్గ కారణ మయ్యెను.

**189.** మిర్జా ఖాదియానీయే, ఆదమ్ మరియు ఈసా అని కూడ ఖాదియానీయులు నమ్ము చున్నారా?

**జ.** ఔను. మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ ఇట్లు వ్రాసెను: "ఏ విధముగా పూర్వము ఆదమ్‌ను షైతాన్ స్వర్గ భ్రష్టుని చేసెనో, అట్లే ఇప్పుడు ఆ షైతాన్‌ను ఈ లోకము నుండి తరిమి వేయుటకు అల్లాహ్ మిర్జా ఖాదియానీకు అదమ్ అను పేరు పెట్టెను. పూర్వము ఏసు క్రీస్తును యూదులు శిలువపై ఎక్కించిరి. దానికి ప్రతీకారముగా ఇప్పటి యూదులగుణములు గల వారిని ఉరికంబము పై ఎక్కించుట కొరకు మిర్జా ఖాదియానీకు, క్రీస్తు అను పేరును పెట్టెను. (తఖ్‌దీరె ఇలాహీ, పే. 29)

**190.** మిర్జా ఖాదియానీ తాను హజ్రత్ నూహ్ అలైహిస్సలామ్ ప్రవక్త కన్నను గొప్పవాడని పేర్కొనెనా?

**జ.** "అల్లాహు తఆలా నా కొరకు అత్యధికముగా చిహ్నాములు (గుర్తులు) చూపు చున్నాడు. ఒకవేళ ఆ చిహ్నాములు నూహ్ అలైహిస్సలామ్ కాలమున చూపి యున్నచో, జనులు నీటి యందు మునిగిపోయి యుండెడివారు కాదు" అని మిర్జా ఖాదియానీ పలికెను. (రూహానీ ఖజాయిన్, భా. 22, పే. 575)

**191.** హజ్రత్ యూసుఫ్ అలైహిస్సలామ్ పై మిర్జా ఖాదియానీ ఎట్లు దాడి చేసెను?

**జ.** ఈ ప్రజలకు యూసుఫ్ అనగా మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ అను నేను ఇస్రాయిల్ వంశపు యూసుఫ్ కన్నా మేలై యున్నాను. అనగా నేను దుఆ

చేసి కూడ కారాగారము నుండి రక్షింప బడితిని. కానీ యాఖూబ్ కుమారుడైన యూసుఫ్ కారాగారములో బంధింపబడెను. (రూహానీ ఖజాయిన్, భా.21, పే.99)

**192.** మిర్జా ఖాదియానీ తాను హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ (ఏసుక్రీస్తు) ప్రవక్త కన్నను గొప్పవాడని పేర్కొనెనా?

**జ.** ఔను. మిర్జా ఖాదియానీ ఇట్లు పలికెను: "అల్లాహ్ ఈ అనుచరులలో మసీహ్ మౌవూద్‌ను పంపెను. మసీహ్ మౌవూద్, అంతకు పూర్వపు మసీహ్ కన్నను గౌరవములో ఉన్నతమై యున్నాడు. నా ప్రాణము ఎవరి చేతిలో యున్నదో వానిపై ప్రమాణము చేసి చెప్పు చున్నాను, మర్యమ్ కుమారుడు నా కాలములో యున్నచో, నేను చేయు పనిని అతను చేయజాలడు, నేను చూపించు మహత్యములు అతడు చూపించ లేడు."

**193.** మిర్జా ఖాదియానీ తనలో సమస్థ ప్రవక్తల ప్రత్యేకతలు ఇమిడి ఉన్నవని పేర్కొనెనా?

**జ.** ఔను. "ఇంతకు పూర్వము, ఎంత మంది ఉత్తమమైన, శ్రేష్ఠమైన ప్రవక్తలు గడచిరో, వారందరి సుగుణములు, విశిష్ఠతలు అల్లాహు తఆలా ఈ కాలములో ఒకే వ్యక్తి యందు బహిర్గతము చేయదలచెను. ఆ వ్యక్తిని నేనే" అని మిర్జా ఖాదియానీ పలికెను. (రూహానీ ఖజాయిన్, భా.21, పే.117-118)

**194.** సమస్త ప్రవక్తల పేర్లను తనలో ఆరోపించు కొనిన మిర్జా ఖాదీయానీ యొక్క కవిత్వమును తెలుపుము?

**జ.** ఆ కవిత్వపు సారాంశమిది: "నేను ఒకప్పుడు ఆదమ్, మరొకప్పుడు మూసా, అప్పుడప్పుడు యాఖూబ్ మరియు ఇబ్రాహీమ్ అయి యున్నాను. అనేక వంశముల వాడను." (దుర్రెసమీన్, పే. 123)

***********

## 11. పవిత్రమైన ఖుర్ఆన్ విషయముగా

**195.** మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారిపై దివ్య వాణి ఏ భాషలో అవతరించినది?
**జ.** అరబీ భాషలో.

**196.** ఖుర్ఆన్ అవతరించిన తరువాత ఏదైన దివ్య గ్రంథము అవతరించ గలదా?
**జ.** లేదు. ప్రళయము వరకు ఎటువంటి దివ్య గ్రంథము అవతరించదు.

**197.** పవిత్రమైన ఖుర్ఆన్ గ్రంథము సురక్షితమై యున్నదా? లేదా?
**జ.** పవిత్రమైన ఖుర్ఆన్ గ్రంథము యొక్క రక్షణ బాధ్యతను స్వయముగా అల్లాహు తఆలానే స్వీకరించి యున్నాడు. ఒక పొల్లు కూడ అటు ఇటు కాకుండా సురక్షితముగా యున్నది.

**198.** పవిత్రమైన ఖుర్ఆన్ గ్రంథము యొక్క రక్షణ బాధ్యతను స్వయముగా అల్లాహు తఆలా స్వీకరించెనని పవిత్రమైన ఖుర్ఆన్ గ్రంథములోని ఏ సూక్తి మూలముగా తెలియు చున్నది?
జ. ఖుర్ఆన్ సూక్తి భావము: నేను ఈ ఖుర్ఆన్‌ను అవతరింప జేసితిని. (అందు వలన) నేనే దీనిని (మార్పు కలుగ కుండ) రక్షించెదను.

**199.** పవిత్రమైన ఖుర్ఆన్ గ్రంథము ఎక్కడ అవతరించినది?
**జ.** పవిత్రమైన మక్కా మరియు మదీనా నగరములలో అవతరించినది.

**200.** మిర్జా ఖాదియానీ తనపై దివ్యవాణి అవతరించెనని ప్రకటించు కొనెనా?
**జ.** ఔను, ప్రకటించు కొనెను. "నేను అల్లాహ్ యొక్క దివ్యవాణి ద్వారా విను ప్రతి విషయము, అన్ని విధాలైన చెడుల నుండి పరిశుద్ధమై యున్నదని భావించు చున్నాను" అని మిర్జా ఖాదియానీ పలికెను. (రూహానీ ఖజాయిన్, భా. 22, పే. 220)

**201.** మిర్జా ఖాదియానీ ఏయే భాషలలో అల్లాహ్ సందేశము తనపై అవతరించి నదని ప్రకటించు కొనెను?

**జ.** అరబీ, ఇబ్రానీ, ఆంగ్లము, ఉర్దూ మరియు అతను స్వయముగా ఎరుగని మరియు అర్థము చేసుకోలేని ఇతర అనేక భాషలలో కూడ అవతరించెనని పేర్కొనెను. (రూహానీ ఖజాయిన్, భా. 18, పే. 435)

**202.** మిర్జా ఖాదియానీ యొక్క ఆంగ్లపు దివ్యవాణిని వినిపింపుము?
**జ.** I am with you. I love you. (రూహానీ ఖజాయిన్, భా. 22, పే. 316)

**203.** మిర్జా ఖాదియానీ పై అవతరించిన దివ్యవాణి ఏ పుస్తకములో కలదు?
**జ.** తజ్కిరహ్.

**204.** ఖాదియానీయుల ప్రకారము పవిత్రమైన ఖుర్ఆన్ గ్రంథము ఎక్కడ అవతరించినది?
**జ.** ఖాదియానీయుల ప్రకారము పవిత్రమైన ఖుర్ఆన్ గ్రంథము ఖాదియాన్ సమీపములో అవతరించినది. (తజ్కిరహ్, పే. 76)

**205.** మిర్జా ఖాదియానీ, పవిత్రమైన ఖుర్ఆన్ గ్రంథమును గూర్చి ఏమి పలికెను?
**జ.** "పవిత్రమైన ఖుర్ఆన్ గ్రంథము అల్లాహ్ గ్రంథము మరియు నా నోటి వాక్కు" అని మిర్జా ఖాదియానీ పలికెను. (తజ్కిరహ్, పే. 77)

**206.** మిర్జా ఖాదియానీ, పవిత్రమైన ఖుర్ఆన్ గ్రంథము సురక్షితమై యున్నదను నమ్మకమును కలిగి యుండెనా?
**జ.** లేదు. మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ ఇట్లు పలికెను: "ఖుర్ఆన్ ఎక్కడ యున్నది? ఖుర్ఆన్ యుండినచో వేరొకరు (మిర్జా ఖాదియానీ) రావలసిన అవసర మేమున్నది. ఖుర్ఆన్ ఈ లోకము నుండి తీసుకో బడినది. అందు వలననే ఖుర్ఆన్‌ను అవతరింప జేయుటకు ముహమ్మద్ (అనగా మిర్జా ఖాదియానీ) మరల రెండవసారి ఈ లోకమునకు పంపబడెను."

**207.** మిర్జా ఖాదియానీ తన షైతానీ ప్రేరణలను దివ్యవాణి అని భావించు చుండెనా?

**జ.** ఔను. "ఎటువంటి నమ్మకము ఏసుక్రీస్తుకు తన దివ్యవాణిపై యుండెనో, మూసాకు తన తౌరాత్‌పై నుండెనో మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారికి ఖుర్ఆన్‌పై నుండినదో, అంతకన్నా అధికముగానే నాకు నా దివ్యవాణిపై నమ్మకము కలదు" అని మిర్జా పలుకు చుండెను. (రూహానీ ఖజాయిన్, భా. 18, పే. 477)

**208.** ఖాదియానీయుల ప్రకారము ఖుర్ఆన్‌లో ఏయే నగరముల పేర్లు వచ్చి యున్నవి?

**జ.** మక్కా, మదీనా, మరియు ఖాదియాన్. (రూహానీ ఖజాయిన్, భా. 3, పే. 140)

**209.** ఖాదియానీయులు మిర్జా ఖాదియానీ యొక్క దుష్ట ప్రేరణను పవిత్రమైన ఖుర్ఆన్ లోని భాగముల వలె ఎన్ని భాగములుగా నమ్ముచున్నారు?

**జ.** 20 భాగములు. "నాపై అవతరించిన అల్లాహ్ యొక్క పలుకుల నన్నింటిని వ్రాసినచో, అవి 20 భాగముల కన్నా తక్కువ కాదు" అని మిర్జా ఖాదియానీ స్వయముగా పేర్కొనెను. (రూహానీ ఖజాయిన్, భా. 22, పే. 407)

**210.** ఖాదియానీయుల ప్రసిద్ధమైన పుస్తకము "తజ్కిరహ్" అనగా నేమి? మరియు ఖాదియానీయుల చెంత దాని స్థానమేమిటి?

**జ.** మీర్జా ఖాదియానీ యొక్క షైతాన్ దుష్ట ప్రేరణలు, ఊహలు, కలల యొక్క సమూహమును "తజ్కిరహ్" అని అందురు. ముస్లిమ్‌లు పవిత్రమైన ఖుర్ఆన్‌ను గౌరవించు నట్లు ఖాదియానీయులు "తజ్కిరహ్" ను గౌరవింతురు.

************

## 12. పవిత్రమైన మక్కా & మదీనా పట్టణముల విషయముగా

**211.** పవిత్రమైన మక్కా మరియు మదీనా పట్టణముల విషయముగా ఖాదియానీయుల నమ్మక మేమిటి?

**జ.** "పవిత్రమైన మక్కా మరియు మదీనా పట్టణముల ఆత్మ సంబంధమైన పరంపర అంతమైపోయినది. ఎవరైనా ఆత్మ జ్ఞానమును పొంద దలచిన వారు ఖాదియాన్ వైపు పయనించ వలయునని" ఖాదియానీయుల విశ్వాసమై యున్నది. (హఖీఖతుర్రూయా, పే. 46)

**212.** ఖాదియానీయుల విశ్వాసము ప్రకారము పవిత్రమైన మక్కా మరియు మదీనాల బరకాత్‌లు (శ్రేయోశుభాలు) ఎక్కడ అవతరింప బడును?

జ. ఖాదియాన్‌లో.

**213.** మిర్జా ఖాదియానీ యొక్క పట్టణమైన ఖాదియాన్‌ని ఖాదియానీయులు ఏమను చుండిరి?

జ. మదీనతుల్ మసీహ్. (నఊజుబిల్లాహ్)

**214.** ఖాదియానీయులు ఖాదియాన్ సాంవత్సరిక ఉత్సవమును ఏమందురు?

జ. జిల్లీహజ్

**215.** ఖాదియానీయులు ఏర్పరచుకొనిన జిల్లీ హజ్ ఎప్పుడు జరుగును?

**జ.** ప్రతి సంవత్సరము డిశంబరు నెల, 26, 27, 28 తేదులలో, మూడు రోజులు జరుగును.

**216.** డిశంబరులో ఖాదియాన్‌లో జరుగు ఉత్సవములో పాల్గొనుటచే కలుగు పుణ్యమును గూర్చి ఖాదియానీయుల అభిప్రాయమేమిటి?

**జ.** నఫిల్ హజ్ కన్నా ఎక్కువ పుణ్యము లభించును. (రూహానీ ఖజాయిన్, భా. 17, పే. 353)

**217.** ఖాదియానీయులు, మిర్జాఖాదియానీ యొక్క ప్రార్థనా మందిరమును ఏమందురు?

**జ.** నఊజుబిల్లాహ్, (అల్లాహ్‌నే శరణు వేడుదము) మస్జిదె అక్సా.

**218.** ఖాదియానీయుల శ్మశానము పేరేమిటి?
**జ.** బిహిష్తీ మఖ్‌బిరహ్.

**219.** అందులో సమాధి చేయుట కొరకు గల నియమమేమిటి?
**జ.** ప్రతి ఖాదియానీ తాను చనిపోవుటకు పూర్వము తన ఆస్తిలోని 10 వ వంతు ఖాదియానీ సమూహమునకు దానము చేయ వలయును. (రూహానీ ఖజాయిన్, భా. 20, పే. 316 – 327)

***********

# 13. హజరాత్ సహాబా కిరామ్ (అనుచరులు) రజియల్లాహు అన్‌హుమ్ విషయముగా

**220.** సహాబీలని ఎవరిని అందురు?

**జ.** విశ్వాసపు స్థితి యందు మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారిని దర్శించి యుండి (కలిసి యుండి) విశ్వాసపు స్థితి యందు మరణించిన పుణ్య పురుషులను సహాబీలందురు.

**221.** స్వయంకృషి మరియు ఆరాధనల మూలముగ ఎవరైన సహాబీ కాగలరా?

**జ.** సహాబీ అగుటకు ఆరాధనలు నియమము కాదు. విశ్వాసపు స్థితి యందు ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారిని కలుసు కొనుట నియమమై యున్నది.

**222.** గౌరవవర్యులైన సహాబాలు నిరపరాధులై యుండిరా?

**జ.** కాదు, కానీ సహాబాల పాపములు క్షమింపబడినవి.

**223.** సహాబా రజియల్లాహు అన్‌హుమ్‌ల విశిష్టతను తెలియజేయు ఖుర్‌ఆన్ సూక్తిని తెలియ జేయుము?

**జ.** సూరయె తౌబహ్, సూక్తి నం. 100. "అందరి కంటే ముందు (ఇస్లామ్ స్వీకారములో) ముందంజ వేసిన ముహాజిర్లు (మక్కా నుండి మదీనా కు వలస వెళ్ళినవారు) మరియు అన్సార్ల (వలస వచ్చిన వారికి సహాయ సహకారము లందిచ్చిన వారు) పట్ల, ఆ తరువాత చిత్తశుద్ధితో వారిని అనుసరించిన ఇతరుల పట్ల దేవుడు ప్రసన్నుడయ్యాడు".

**223.** సహాబా రజియల్లాహు అన్‌హుమ్‌ల విశిష్టతను తెలియజేయు మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి పలుకులను తెలియ జేయుము?

**జ.** "మీరెవ్వరు కూడ నా అనుచరులను నిందించకుడు. మీలో ఎవ్వరైనను ఒహదు కొండంత బంగారమును దానము చేసినను సహాబాల పుణ్యముతో సమానమైన పుణ్యమును పొందలేరు, కాదుకదా అందులో సగము కూడ

పొందలేరు.” అని మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపిరని హజ్రత్ అబూసయీద్ రజియల్లాహు అన్హు గారు తెలియజేసిరి.

**225.** ఖాదియానీయులు మిర్జా ఖాదియానీ సహచరులను ఏమనేవారు?
**జ.** సహాబయె కిరామ్ (అల్లాహ్ క్షమించుగాక)

**226.** ఖాదియానీయులు మిర్జాఖాదియానీ యొక్క 313 గుమస్తాలను ఏమనేవారు?
**జ.** బదర్ సహచరులు.

**227.** హజ్రత్ అబూబక్ర్ మరియు ఉమర్ రజియల్లాహు అన్హుమ్‌లను నిందించిన దుష్ట స్వభావముగల ఖాదియానీ ఎవరు?
**జ.** మౌల్వీ ఫాజిల్.

**228.** హజ్రత్ అబూబక్ర్ మరియు ఉమర్ రజియల్లాహు అన్హుమ్‌లను దుష్టుడైన మౌల్వీ ఫాజిల్, ఏమని నిందించెను?
**జ.** “హజ్రత్ అబూబక్ర్ మరియు ఉమర్ (రజియల్లాహు అన్హుమ్) ! వీరు గులామ్ అహ్మద్ యొక్క బూట్లు విప్పుటకు కూడ పనికిరారు” అని దుష్టుడైన మౌల్వీ ఫాజిల్ పలికెను.

**229.** మిర్జాఖాదియానీ, హజ్రత్ అలీ రజియల్లాహు అన్హుమ్ విషయముగా ఏమని పలికెను?
**జ.** “నాయకత్వపు పాత ప్రాతినిధ్యమును విడిచి పెట్టి, క్రొత్త ప్రాతినిధ్యమును అంగీకరించుము. సజీవుడైన అలీ మీలో యుండగా, అతనిని విడిచి పెట్టి, నిర్జీవుడైన అలీని వెదుకుచున్నారు.” అని మిర్జా ఖాదియానీ పలికెను. (మల్ఫూజాతె అహ్మదియా, భా. 1, పుట, 400)

**230.** ఎవడు హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు మరియు హజ్రత్ ఫాతిమ రజియల్లాహు అన్హుమా ల ఆత్మనైపుణ్యముల వారసుడని వాదించెను?
**జ.** బహిష్కృతుడైన మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ. (మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్

ప్రసంగము, దినపత్రిక అల్‌ఫజ్‌లె ఖాదియాన్, సంపుటి 13, సంకలనము 20)

**231.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ, హజ్రత్ హుస్సైన్ రజియల్లాహు అన్‌హు ను ఎట్లు నిందించెను?

**జ.** నా ప్రతి ఘడియ యొక్క త్యాగము వందమంది హుస్సైన్ (రజియల్లాహు అన్‌హు) గారి త్యాగమునకు సరిసమానమై యున్నది.

**232.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ ఏవిధముగా తాను హుస్సైన్ రజియల్లాహు అన్‌హు గారి కన్నను అధిక్యతను నిరూపించ ప్రయత్నించెను?

**జ.** "నేను ప్రతి ఘడియ కర్‌బలాలో విహరింతును. కాబట్టి హుస్సేన్ నా జేబులో యున్నాడు." అని మిర్జా పలికెను. (రూహానీ ఖజాయిన్, భా. 18, పే. 477)

**233.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ, ఏ అసభ్యకరమైన పలుకులతో హజ్రత్ ఫాతిమ రజియల్లాహు అన్‌హా ను నిందించెను?

**జ.** మిర్జాఖాదియానీ ఇట్లు పలికెను: "హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్‌హా దివ్య స్థితి యందు తన తొడపై నా తలను ఉంచుకొనెను మరియు నేను అందులోనుంచి ఉన్నానని చూపెను." (రూహానీ ఖజాయిన్, భా. 18, పే. 213)

**234.** మిర్జాఖాదియానీ ఏ పలుకులతో హజ్రత్ అబూహురైరా రజియల్లాహు అన్‌హు ను నిందించెను?

**జ.** మిర్జాఖాదియానీ ఇట్లు పలికెను : అబూహురైర (రజియల్లాహు అన్‌హు) ధనవంతుడై యుండెను. కానీ బుద్ధి మంచిది కాదు. (రూహానీ ఖజాయిన్, భా. 19, పే. 127)

***********

## 14. సామాన్య మానవుల విషయముగా

**235.** మిర్జా ఖాదియానీని ప్రవక్త యని విశ్వశించని వారిని ఖాదియానీయులు ఏమనేవారు?

**జ.** గైర్ అహ్మదీ, కాఫిర్ (అవిశ్వాసులు).

**236.** ముస్లిమ్‌లకు సంబంధించిన ఏయే విషయాలలో మిర్జా ఖాదియానీ వ్యతిరేకించెను?

**జ.** మిర్జా బషీరుద్దీన్ మహ్‌మూద్ తన తండ్రి మిర్జా ఖాదియానీ మూలముగా ఇట్లు తెలిపెను: "అల్లాహు తఆలా ను గూర్చి, రసూలె కరీమ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్, ఖుర్‌ఆన్, నమాజ్, రోజహ్, హజ్, జకాత్ అంతేకాక ప్రతి విషయములోను వ్యతిరేకించెను. (తఖ్‌రీరె మీర్జా బషీరుద్దీన్ మహ్‌మూద్, రోజానామా అల్‌ఫజ్ల్, 30-07-1931)

**237.** ముస్లిమ్‌లతో విడిపోవుటను మిర్జా ఖాదియానీ ఎట్లు (ఏ పలుకులతో) తెలిపెను?

**జ.** ఖాదియానీయులు ఇట్లు తెలియజేయు చున్నారు: "హజ్రత్ మసీహ్ మౌవూద్ (మిర్జాగులామ్ అహ్మద్ ఖాదియానీ) గైర్ అహ్మదీయులు అనగా ముస్లిమ్‌లతో మనకు ఎలాంటి సంబంధము లేదు. వారి సంతోషములో గానీ దుఃఖములో గానీ, వారి పెండ్లిళ్ళతో గానీ మనకు ఎటువంటి సంబంధము లేదని స్పష్టముగా తెలిపెను. వారి దుఃఖములో పాలుపంచుకో నప్పుడు, వారి జనాజాలో ఎలా వెళ్ళగలము" అని తెలిపెను.

**238.** ముస్లిమ్‌ల విషయముగా మీర్జా బషీరుద్దీన్ ఏమి పలికెను?

**జ.** "మన విద్యుక్త ధర్మమేమనగా, మనము గైర్ అహ్మదీయులను (ముస్లిమ్‌లను) ముస్లిమ్‌లని భావించ రాదు మరియు వారి వెనుక నమాజ్ కూడ చదువ రాదు. ఎందువలననగా, వారు ఖుదా యొక్క ఒక నబీని (మిర్జా గులామ్ అహ్మద్‌ను) నిరాకరించిరి" అని మిర్జా బషీరుద్దీన్ పలికెను.

**239.** ఖాదియానీయులు ముస్లిమ్‌ల వెనుక నమాజ్ ఎందుకు చదువరు? అమ్మాయిని ఎందుకు ఇవ్వరు?

**జ.** ఎందువలననగా, ముస్లిమ్‌లను కాఫిర్‌లుగా భావింతురు. "కాఫిర్ వెనుక నమాజ్ చదువుట మరియు అమ్మాయి నిచ్చుట హరామ్ (నిషిద్ధము) మరియు మిక్కిలి నిషిద్ధమై యున్నది" అని ఖాదియానీ పలికెను. (మల్‌ఫూజాతె అహ్మదియ, భా. 1, పే. 525)

**240.** ఒక ఖాదియానీ తన కుమార్తె వివాహము ముస్లిమ్‌తో చేయదలచి నప్పుడు మిర్జా ఖాదియానీ ఆ ఖాదియానీతో ఏమి పలికెను?
**జ.** "అమ్మాయి యింట్లోనే యున్నను పరువాలేదు, కానీ గైర్ అహ్మదీయుల (ముస్లిమ్‌ల) తో వివాహము చేయరాదు," అని మిర్జా ఖాదియానీ పలికెను. "హజ్రత్ మసీహ్ మౌవూద్, ఏ అహ్మదీయుడు కూడ తన కుమార్తెను అహ్మదీయులు కాని వారికి ఇవ్వరాదను ఉన్నతమైన ఆజ్ఞ నొసంగెను. దీనిని తప్పక ఆచరించుట కూడ ప్రతి అహ్మదీయునికి తప్పనిసరియై యున్నది." అని మిర్జా బషీరుద్దీన్ మౌవూద్ పలికెను. (సిల్‌సిలయె అహ్మదియా, పే. 84,85)

**241.** మిర్జా ఖాదియానీ మరణము తరువాత ఒక ఖాదియానీ తన కూతురి వివాహము ఒక ముస్లిమ్‌తో చేసినప్పుడు, ఖాదియానీయులు అతనినేమి చేసిరి?
**జ.** తన కూతురి వివాహము ఒక ముస్లిమ్‌తో చేసెనను కారణముచే, అతనిని ఖాదియానీ మతము నుండి బహిష్కరించిరి.

**242.** మిర్జా ఖాదియానీ ముస్లిమ్‌లతో ఎట్లు ప్రవర్తించు చుండెను?
**జ.** హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు క్రైస్తవులతో ప్రవర్తించిన విధముగా ప్రవర్తించు చుండెను.

**243.** అహ్మదీయులు కానివారి (అనగా ముస్లిమ్‌ల) అమ్మాయిలతో అహ్మదీయులు వివాహము చేసుకొనుట ఎట్లు సమ్మతమై యున్నది?
**జ.** ఎందువలననగా, ఖాదియానీయుల దగ్గర ముస్లిమ్ అమ్మాయిలు దైవదత్త గ్రంథముగల వారి (యూదులు, క్రిస్టియన్లు) తో సమానము, కనుక వివాహమునకు అనుమతి ఇవ్వడమైనది.

**244.** మిర్జా ఖాదియానీ తన ఏ కుమారుని జనాజా నమాజ్ చదువ లేదు?

**జ.** మిర్జా ఫజ్‌లె అహ్మద్ యొక్క జనాజా నమాజ్ చదువ లేదు.

**245.** మిర్జా ఫజ్‌లె అహ్మద్ యొక్క జనాజా నమాజ్ మిర్జా ఖాదియానీ ఎందుకు చదువ లేదు.

**జ.** మిర్జా ఫజ్‌లె అహ్మద్ తన తండ్రిని ప్రవక్తగా అంగీకరించలేదు, నిరాకరించెను. కాబట్టి మిర్జా ఫజ్‌లె అహ్మద్ యొక్క జనాజా నమాజ్ మిర్జా ఖాదియానీ చదువలేదు.

**246.** "పిల్లలు నిరపరాధులై యుందురు. అటువంటప్పుడు, అహ్మదీయులు కాని (ముస్లిమ్‌ల) పిల్లల జనాజా నమాజ్ ఎందుకు చదువరాదు" అని ఎవరిని ప్రశ్నించడమైనది?

**జ.** బషీరుద్దీన్ మహ్మూద్‌ను ప్రశ్నించడమైనది.

**247.** నిరపరాధులైన ముస్లిమ్ పిల్లల జనాజా నమాజ్ చదువుట విషయముగా బషీరుద్దీన్ మహ్మూద్ ఏమి సమాధానము చెప్పెను?

**జ.** క్రైస్తవుల పిల్లలు నిరపరాధులైనను వారి జనాజా నమాజ్ ఎలాగైతే చదువబడదో, అట్లే అహ్మదీయులు కాని వారి (ముస్లిమ్) పిల్లల జనాజా నమాజ్ కూడ చదువ బడదు. (అల్‌ఫజ్ల్ పత్రిక, బహవాలా ఖాదియానీ మజ్‌హబ్‌కా ఇల్మీమహాసిబా, పే. 582)

**248.** ఖాదియానీయులు ఎవరైనా ముస్లిమ్‌ల పాప క్షమాపణ (మగ్‌ఫిరత్) కొరకు దుఆ చేయుదురా?

**జ.** "అహ్మదీయులు కానివారు (ముస్లిమ్‌లు) కాఫిర్లని ఋజువు చేయబడి యున్నది. కాబట్టి కాఫిర్ల కొరకు పాప క్షమాపణ దుఆ చేయుట తగదు" అని ఖాదియానీయుల పుస్తకములలో యున్నది. (అఖ్‌బారుల్‌ఫజ్ల్, బహవాలా ఖాదియానీ మజ్‌హబ్‌కా ఇల్మీమహాసిబా, పే. 581)

**249.** ఖాదియానీయులు ముస్లిమ్‌లకు సలామ్ ఎందుకు చేయుదురు?

**జ.** "హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు కొన్ని సమయములలో యూదులకు కూడ సలామ్ యొక్క జవాబును ఇచ్చు చుండిరి" అని మిర్జా

బషీరుద్దీన్ మహ్మూద్ పలికెను. (కలిమతుల్ ఫస్ల్, పే. 71, బహవాలా ఇల్మీ మహాసిబా, పే. 595, బషీర్ అహ్మద్ ఖాదియానీ)

(బహుశా వీరు ముస్లిమ్‌లను యూదులని భావించి సలామ్ చేయుట, దానికి జవాబిచ్చుట చేయుచున్నారు)

**250.** మిర్జా ఖాదియానీ అతనిని వ్యతిరేకించిన వారిని ఏమనెను?

**జ.** తనను వ్యతిరేకించిన వారిని, క్రైస్తవులు, కపటులు, యూదులు అని పలికెను.

**251.** తన అసత్యపు ప్రవక్తత్వమును అంగీకరించని పురుషులను మిర్జా ఖాదియానీ ఏమనెను?

**జ.** మిర్జా ఖాదియానీ వారిని పందులు, లంజా కొడుకులు, నీచులు మొదలగు కఠిన పదములతో దూషించెను.

**252.** తన అసత్యపు ప్రవక్తత్వమును అంగీకరించని స్త్రీలను మిర్జా ఖాదియానీ ఏమనెను?

**జ.** మిర్జా ఖాదియానీ వారిని ఆడ కుక్కలు, లంజ బిడ్డలు, నీచురాండ్రు మొదలగు కఠిన పదములతో దూషించెను.

**253.** మిర్జా ఖాదియానీ తనను వ్యతిరేకించిన వారి గతి ఏమగునని పల్కెను?

**జ.** నరక ప్రాప్తి యగునని పలికెను.

************

# 15. ఇస్లామ్ యొక్క శత్రువులతో ఖాదియానీయుల సంబంధములు

**254.** మిర్జా ఖాదియానీ యొక్క వంశస్థులు ఎవరికి విధేయులై యుండిరి?
**జ.** ఆంగ్లేయులకు విధేయులై యుండిరి. "గవర్నమెంటు (ఆంగ్లేయుల) యొక్క మేలును మిక్కిలిగా కోరుకొను వంశమునకు సంబంధించిన వాడను నేను" అని మిర్జా ఖాదియానీయే స్వయముగా పలికెను.

**255.** మిర్జా ఖాదియానీ యొక్క తండ్రి గులామ్ ముర్తజా విషయముగా ఆంగ్లేయుల అభిప్రాయమేమిటి?
**జ.** ఆంగ్లేయుల విధేయుడు మరియు వారి మేలును కోరువాడై యుండెను. ఆయనకు గవర్నరు యొక్క దర్బారులో ఆసన ముండెను. (రూ ఖ, భా. 13, పే. 4-6)

**256.** 1857 వ సంవత్సరపు స్వాతంత్ర్య సమరములో గులామ్ ముర్తజా ఎవరికి విధేయుడై యుండెను? ఎవరితో నమ్మక ద్రోహము చేసెను?
**జ.** 1857 వ సంవత్సరపు స్వాతంత్ర్య సమరములో గులామ్ ముర్తజా 50 రౌతులతో ఆంగ్లేయులకు సహాయ పడెను. స్వాతంత్ర్య సమర యోధులతో నమ్మక ద్రోహము చేసెను. (రూహానీ ఖజాయిన్, భా. 13, పే. 4-6)

**257.** మిర్జా ఖాదియానీ ఎవరి ప్రోత్సాహముతో ప్రవక్తత్వపు దావా చేసెను?
**జ.** ఆంగ్లేయుల ప్రోత్సాహముతో.

**258.** ఆంగ్లేయుల ప్రోత్సాహముతో దావా చేసెననుటకు ముస్లిమ్‌ల చెంత ఏమి ఋజువున్నది?
**జ.** "నేను ఆంగ్లేయులచే నాటబడిన మొక్కనని" స్వయముగా మిర్జాగులామ్ ఖాదియానియే తెలిపెను. (మజ్‌మూఅయె ఇష్తిహారాత్, భా. 3, పే. 21)

**259.** మిర్జాగులామ్ ఖాదియానీ తాను ప్రకటించుకొన్న విధముగా ప్రారంభము నుండి 60 యేండ్ల వరకు ఏ కార్యములలో నిమగ్నుడై యుండెను?
**జ.** ఇతను ముస్లిమ్‌ల మనస్సులను ఆంగ్లేయ ప్రభుత్వమునకు అనుకూలముగను, వారికి మేలు చేయు వారుగను, వారిని ప్రేమించు వారుగను, వారిపై కనికరించు

వారుగను చేయుట యందు నిమగ్నమై యుండెను.

**260.** మిర్జాగులామ్ ఖాదియానీ ఆంగ్లేయులను బలపరుచుట కొరకు ఎన్ని పుస్తకములు వ్రాసెదనని పలికెను?

**జ.** నేను ఆంగ్లేయుల పాలనను బలపరచుట కొరకు మరియు యుద్ధప్రయత్నములు విడిచిపెట్టుట కొరకు వ్రాసిన పుస్తకముల నన్నింటిని చేర్చిన 50 అల్మరాలు వాటితో నిండిపోవును. (రూహానీ ఖజాయిన్, భా. 15, పే. 155-156)

**261.** మిర్జాగులామ్ ఖాదియానీ పేర్కొనిన ఇస్లామ్ లోని రెండు భాగములు ఏవి?

**జ.** అవి (1) అల్లాహు తఆలాకు విధేయులై యుండుట. (2) (ఆంగ్ల) ప్రభుత్వమునకు విధేయులై యుండుట. (రూహానీ ఖజాయిన్, భా. 6, పే. 381)

**262.** ఎవరికి విధేయులై యుండమని మిర్జాగులామ్ ఖాదియానీ, ముస్లిమ్‌లను ఆజ్ఞాపించెను?

**జ.** ఆంగ్లేయులకు.

**263.** మిర్జాగులామ్ ఖాదియానీ ఇస్లామ్ యొక్క ఏ స్థంభమును (ముఖ్య కార్యమును) నిషిద్ధమని పలికెను?

**జ.** జిహాద్ (మతము కొరకు పోరాడుట)

**264.** ఇంగ్లాండు ప్రభుత్వమును మిర్జాగులామ్ ఖాదియానీ ఏ పేరుతో పిలిచెను?

**జ.** బారానె రహ్మత్. (కారుణ్యపు వర్షము)

**265.** మిర్జా గులామ్ ఖాదియానీ, తన మరియు తన వంశము యొక్క విధి ఏమని తెలిపెను?

**జ.** "శుభప్రదమైన ఈ ఆంగ్ల ప్రభుత్వమునకు ఎల్లప్పుడు విధేయులై యుండుట, తనపై, మరియు తన వంశముపై విధియై యున్నది" అని మిర్జా గులామ్ ఖాదియానీ పలికెను. (రూహానీ ఖజాయిన్, భా. 3, పే. 126)

**266.** ఆంగ్లేయులకు విరుద్ధముగా పోరాడు వారిని మిర్జా గులామ్ ఖాదియానీ ఏమనెను?
**జ.** “నేను వాస్తవమునే చెప్పు చున్నాను, మేలుచేయు వారికి (బ్రిటిషు ప్రభుత్వమునకు) కీడు తలపెట్టుట దుష్టుని కార్యమై యున్నది” అని మిర్జా గులామ్ ఖాదియానీ పలికెను. (రూహానీ ఖజాయిన్, భా. 6, పే. 381)

**267.** ఆంగ్ల ప్రభుత్వమునకు విధేయులు కాని స్వాతంత్ర్య యోధులను మిర్జా గులామ్ ఖాదియానీ ఏమని పిలిచెను?
**జ.** దుర్మార్గులు, నీచులు అని పిలిచెను.

**268.** మిర్జా గులామ్ ఖాదియానీ 1857 వ సంవత్సరపు స్వాతంత్ర్య పోరాటములో ముఖ్య పాత్ర వహించిన వారినేమనెను?
**జ.** దొంగలు, దారిదోపిడి దొంగలు మరియు దుష్టులని అనెను.

**269.** ఖాదియానీయుల ముఖ్య కేంద్రము గల ఇస్రాయీలుల పట్టణమేది?
**జ.** హయ్‌ఫా / హీఫ

**270.** అరబ్బులను తురకులుగా దురభిప్రాయమును కలిగించుటకు వ్రాసిన రచనలను ఎవరు రచించిరి? వాటిని ఎవరు ప్రచారము చేసిరి?
**జ.** ఆ రచనలను రచించినది మరియు ప్రచారము చేసినది మిర్జా గులామ్ ఖాదియానీ.

**271.** ఉస్మానియా ప్రభుత్వము అంతమైనప్పుడు తన అనుచరులను దీపాలంకరణకు ఆజ్ఞాపించిన వారెవ్వరు?
**జ.** మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్.

**272.** ఏ ప్రభుత్వాధిపతి యొక్క మరణ సమయమున ఖాదియానీయులు హల్వా వండిరి మరియు సంతోషముతో భంగ్రా నాట్యమాడిరి?
**జ.** సౌదీ అరబ్ యొక్క సుహృదయుడు హర్మైన్ షరీఫైన్‌ల సేవకుడు ఫైసల్ షహీద్ రహ్మతుల్లాహి అలైహ్ మరణ సమయమున.

***********

## 16. ఖాదియానీయులతో సంబంధబాంధవ్యాల విషయముగా షరీఅత్ యొక్క ఆజ్ఞలు

**273.** ఖాదియానీయులతో సంబంధబాంధవ్యాలు కలిగియుండుట ఎట్లుండును?
**జ.** ఖాదియానీయులు మత భ్రష్టులు మరియు నాస్తికులు. వారితో బాంధవ్యము నెరపుట విశ్వాసమునకు విరుద్ధమై యున్నది.

**274.** పొరుగువారగుట వలన గానీ, మిత్రులగుట వలన గానీ ఖాదియానీయులు ఆహ్వానించిన విందుకు హాజరగుట, లేక వారిని విందుకు ఆహ్వానించుట ఎట్లుండును?
**జ.** మతభ్రష్టులైన వారి కొరకు ఇవ్వబడిన ఆజ్ఞలే ఖాదియానీయులకు కూడ వర్తించును. కాబట్టి వారు ఆహ్వానించిన విందుకు హాజరగుట, లేక వారిని విందుకు ఆహ్వానించుట తగదు. తీర్పు దినమున దీనికి సమాధాన మియ్యవలసి యుంటుంది.

**275.** ఖాదియానీ అమ్మాయితో ముస్లిమ్ బాలుని వివాహము సమ్మతమేనా?
**జ.** ఖాదియానీయులు మతభ్రష్టులయిన వారు మరియు నాస్తికులు. ఖాదియానీ అమ్మాయితో ముస్లిమ్ బాలుర వివాహము సమ్మతము కాదు.

**276.** పొరబాటున ఎవరైనా ఖాదియానీ అమ్మాయితో వివాహము చేసుకొనిన ఏమి చేయ వలయును?
**జ.** ఆ అమ్మాయిని ఇస్లామ్ స్వీకరించునట్లు చేయ వలయును. అందుకు ఆ అమ్మాయి అంగీకరించనిచో, వెంటనే ఆవిడకు విడాకులు ఇవ్వ వలయును. తరువాత ఎప్పుడును భార్యాభర్తల సంబంధముంచరాదు.

**277.** ఎవరైనా తెలిసి కూడ ఖాదియానీ అమ్మాయితో వివాహము చేసుకొనిన ఏమి చేయ వలయును? అతను ముస్లిమ్‌గా కొనసాగుతాడా లేదా?
**జ.** తెలిసికూడ ఖాదియానీ అమ్మాయిని ముస్లిమ్‌గా భావించి వివాహము చేసుకొనిన వ్యక్తి కాఫిర్ (అవిశ్వాసి) అగును మరియు ఇస్లామ్ నుండి

భ్రష్టుడగును. కారణమేమనగా అవిశ్వాసపు అఖాయిద్‌లను (నమ్మకములను) విశ్వాసపు అఖాయిద్‌లు (నమ్మకములు) గా భావించుటచే అతడు కూడ అవిశ్వాసి యగును.

**278.** ఖాదియానీయులు జబహ్ చేసిన (కోసిన) జంతువు మాంసమును తిన వచ్చునా?
జ. ఖాదియానీయులు మతభ్రష్టులైన వారు మరియు నాస్తికులు. కాబట్టి వారు జబహ్ చేసిన (కోసిన) జంతువు మాంసమును తినుట నిషిద్ధమై యున్నది.

**279.** ఖాదియానీయుల జనజ़ా నమాజ़్‌లో ముస్లిమ్ పాల్గొనుట, జనాజ़ానా మోయుట తగునా?
**జ.** ఖాదియానీయులు మత భ్రష్టులైన వారు మరియు నాస్తికులు. వారి జనాజ़ా నమాజ़్ అంగీకరింపబడుదు. అందులో పాల్గొనుట కూడ తగదు.

**280.** ఖాదియానీయుల శవములను ముస్లిమ్‌ల శ్మశానములో పాతిపెట్ట వచ్చునా?
**జ.** ఖాదియానీయులు మత భ్రష్టులైన వారు. కాబట్టి వారి శవములను ముస్లిమ్‌ల శ్మశానములో పాతిపెట్టుట తగదు.

**281.** ఖాదియానీయులను అహ్మదీ అనుట తగునా?
**జ.** ఖాదియానీయులను అహ్మదీ అనుట తగదు.

**282.** ఖాదియానీయులు అహ్మదీ అని ఎట్లు మోసగించు చున్నారు?
**జ.** అహ్మద్‌తో సంబంధము కలవారు అహ్మదీయులు. ఖాదియానీయులు మిర్జా గులామ్ అహ్మద్‌ను అహ్మద్ అనుచున్నారు. దానిని ఖుర్‌ఆన్‌లోని సఫ్ సూరహ్ లోని 6 వ సూక్తి (ఈసా ప్రవక్త ఇట్లు పలికెను: నా తరువాత మరొక ప్రవక్త రానున్నాడని శుభవార్త నందజేయు చున్నాను. అతని పేరు అహ్మద్ అవుతుంది.) అర్థమును వక్రీకరించి, ఇతనే ప్రవక్త అనుచున్నారు. ఇచ్చట మిర్జా – అహ్మద్ కాదు, మిర్జా, గులామె అహ్మద్, అనగా అహ్మద్ సేవకుడు. ఖుర్‌ఆన్ లోని అహ్మద్ అన్నదానికి మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు

అలైహి వ సల్లమ్ అని అర్థము. అంతేకాని ఖుర్ఆన్ లోని అహ్మద్‌కు, భ్రష్టుడు, నీచుడైన మిర్జా గులామ్ అహ్మద్‌కు ఎటువంటి సంబంధము లేదు.

**283.** లాహోరీ గ్రూప్ కూడ ఖాదియానీయులేనా?

**జ.** ఔను. వీరు కూడ మిర్జా ఖాదియానీని అనుసరించు వారే. హకీమ్ నూరుద్దీన్ మరణించిన తరువాత ఖాదియానీయులు రెండు గ్రూపులుగా విడిపోయిరి. ఎక్కువ మంది మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ చేతిపై ప్రమాణము (బైఅత్) చేసిరి. కొద్ది మంది ప్రమాణము చేయలేదు. అటువంటి వారు లాహోర్‌ను కేంద్రముగా చేసుకొని యుండిరి. వారి నాయకుడు 'ముహమ్మద్ అలీ లాహోరీ'.

**284.** ఆ రెండు వర్గములలో గల భేదమేమిటి?

**జ.** లాహోరీ వర్గమునకు చెందిన వారు, మిర్జా ఖాదియానీని నబీ (ప్రవక్త) అనుటకు కలవర పడుదురు. అతనిని మసీహ్ మౌవూద్, మహ్దీ మౌవూద్ అని తలంతురు. 14వ శతాబ్దపు ముజద్దిద్ (వైతాళికుడు)అని గుర్తు చేసుకొనేవారు.

**285.** లాహోరీ వర్గమునకు చెందినవారు ముస్లిమ్‌లా? కాదా?

**జ.** మిర్జాను అనుసరించే అన్ని వర్గముల వారికి ఒకే విధమైన ఆజ్ఞ వర్తిస్తుంది. ఎందుకనగా మిర్జా మత భ్రష్టుడు. అతనిని అనుసరించు వారును మత భ్రష్టులే.

**286.** మౌలానా సయ్యిద్ అతాఉల్లాహ్ షాహ్ బుఖారీ రహ్మతుల్లాహ్ అలైహ్ గారు ఖాదియానీ వర్గము మరియు లాహోరీ వర్గమును గూర్చి ఏమని శెలవిచ్చిరి?

**జ.** "వీరిద్దరును పందులే, ఒకటి తెల్ల పంది ఐతే ఇంకొకటి నల్ల పంది" అని షాహ్ గారు శెలవిచ్చిరి.

****************

# 17. ఖాదియానీయులకు ప్రతికూలముగా వివిధ ఉలమాల అభిప్రాయములు

**287.** అల్లామహ్ సయ్యిద్ అన్వర్ షాహ్ కశ్మీరీ రహ్మతుల్లాహి అలైహ్ మిర్జా ఖాదియానీ విషయముగా ఏమి సెలవిచ్చిరి?

**జ.** మిర్జా గులామ్ ఖాదియానీ నిస్సందేహముగా బహిష్కరింపబడిన వాడు. షైతాన్ కన్నను అధికముగా శపింప బడిన వానిగా అతనిని భావించుట ముస్లిమ్‌ల విశ్వాసము (ఈమాన్) లో ఒక భాగమై యున్నది. షైతాను ఒక్క ప్రవక్తనే ఎదిరించెను. ఈ దుర్మార్గుడు ప్రవక్తలందరిపై నిందలు మోపెను. మిర్జా ఖాదియానీ ఈ కాలపు అతి పెద్ద దజ్జాల్ (ఒంటి కంటి పాషండుడు) అయి యున్నాడు.

**288.** హజ్రత్ మౌలానా అష్రఫ్‌అలీ థాన్వీ రహ్మతుల్లాహి అలైహ్, మిర్జా ఖాదియానీ విషయముగా ఏమి పలికిరి?

**జ.** లాహోరీ ఖాదియానీయులు మిర్జా ఖాదియానీనీ ప్రవక్తగా అంగీకరించ లేదు, కానీ ఖాదియానీయుల విశ్వాసములను (అఖాయిద్) లాహోరీ ఖాదియానీయులు అవిశ్వాసపు పలుకులని (కుఫ్ర్ అని) అంగీకరించరు. కుఫ్ర్‌ను, కుఫ్ర్ అని అంగీకరించక పోవుట కూడ కుఫ్ర్ అగును. ఎవరైనా వ్యక్తి ముసీలమ కిజ్జాబ్‌ను ప్రవక్తగా అంగీకరించక పోయినను, అతని అఖాయిద్‌లను (అవిశ్వాసపు నమ్మకములను) కుఫ్ర్ అని అంగీకరించనిచో, అటువంటి వ్యక్తి ముస్లిమ్ అనబడునా? లేదు అని అర్థము.

**289.** షేఖుల్ హింద్ మౌలానా మహ్‌మూదుల్ హసన్ రహ్మాతుల్లాహి అలైహ్ మిర్జా ఖాదియానీయుల విశ్వాసములు మరియు పలుకుల విషయముగా ఏమి శెలవిచ్చిరి?

**జ.** ఖాదియానీయుల వంటి విశ్వాసములు మరియు పలుకులుగల ఏ వ్యక్తి ఐనను, అతను విద్యావంతుడు (ఆలిమ్) ఐనను, విద్యావిహీనుడైనను, ఇస్లామ్ నుండి వేరగుటలో ఎటువంటి సందేహము లేదు. కాబట్టి, మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ మరియు అతని సమస్త అనుచరులు మత భ్రష్టులై నాస్తికులు,

కాఫిర్‌లు మరియు మార్గభ్రష్టులైన వారిలో చేరిపోయిరి. వివేక హీనుడు, మూర్ఖులు మార్గ భ్రష్టులు తప్ప ఇటువంటి విశ్వాసాలను నమ్మరు, అటువంటి వారిని అనుసరించరు.

**290.** "ముస్లిమ్‌లు ఖాదియానీయులను బహిష్కరించుటను, వారిపై దౌర్జన్యము చేసినట్లని భావించు వ్యక్తి, మరియు వారితో సంబంధాలు విడిచి పెట్టుట అనవసరపు దౌర్జన్యమని భావించు వ్యక్తి, ఇస్లామ్ నుండి బహిష్కృతుడగును. మరియు కాఫిర్‌ను కాఫిర్ అననివాడు కూడ కాఫిర్ అగును" అని ఎవరు పలికిరి?

**జ.** మౌలానా అహ్మద్ రజాఖాన్ బరేల్వీ రహ్మతుల్లాహి అలైహ్.

**291.** "ఎవరు ఖాదియానీయులకు ప్రతికూలముగా పనిచేయరో వారు నా శిష్యులు కారు" అని తన నాలుగు లక్షల శిష్యులతో పలికిన హిందూదేశపు ఆలిమ్ (పండితుడు) మరియు ఆత్మజ్ఞానముగల మహానుభావులెవరు?

జ. మౌలానా సయ్యిద్ ముహమ్మద్ అలీ మూంగేరీ రహ్మతుల్లాహి అలైహ్.

**292.** "ఓ జలాలుద్దీన్ షమ్స్! నీవు ఈ విధముగా అంగీకరించనిచో, కండ్లు మూసు కొనుము, నేను నీకు ఇప్పుడే మిర్జా ఖాదియానీ నరకములో కాలుచుండుటను చూపెదను" అని బహావల్‌పూర్ కోర్టులో ఖాదియానీయుల లాయర్ జలాలుద్దీన్‌తో ఏ మహానుభావుడు పలికెను?

**జ.** అల్లామ సయ్యిద్ అన్వర్ షాహ్ కష్మీరీ రహ్మతుల్లాహి అలైహ్.

**293.** షాహ్ అబ్దుల్ ఖాదిర్, రాయ్‌పూరీ రహ్మతుల్లాహి అలైహ్ గారు అంతిమ ప్రవక్త విషయముగా ఏమి పలికెను?

**జ.** షాహ్ అబ్దుల్ ఖాదిర్, రాయ్‌పూరీ రహ్మతుల్లాహి అలైహ్ గారిని ఒక వ్యక్తి వజీఫ (జపము) ను గూర్చి అడుగగా వారు ఇట్లు తెలిపిరి: "అంతిమ ప్రవక్త సిద్ధాంతమును (మస్అల) ఉపన్యసించు చుండుము, అంతిమ ప్రవక్త యొక్క పనిని చేస్తూ యుండుము, అంతిమ ప్రవక్త విశ్వాసపు పరిరక్షణయే సమస్త వజీఫ (జపము) ల కన్నను శ్రేష్టమైనది".

**294.** మౌలానా లాల్‌హుసేన్ అఖ్తరీ స్వప్నములో మిర్జా ఖాదియానీను ఏ పరిస్థితులలో చూసి ఖాదియానియత్వము నుండి తౌబ చేసుకొనెను?

**జ.** మౌలానా స్వప్నములో మిర్జా ఖాదియానీను నరకములో కాలుచున్న పంది ఆకారములో చూసెను. నిద్రనుండి మేల్కొనిన తరువాత ఖాదియానీయత నుండి తౌబ చేసుకొనెను.

**295.** "అంతిమ ప్రవక్తత్వపు రక్షకులైన రజాకారులు భూమిపై నిద్రించ నేనెట్లు మంచముపై పరుండ గలను" అని పలికి జైలులో మంచముపై పరుండుటకు నిరాకరించిన మహానుభావుడు ఎవరు?

**జ.** మౌలానా అహ్మద్ అలీ, లాహోరీ రహ్మతుల్లాహి అలైహ్ గారు.

**296.** షాహ్ అబ్దుర్రహీమ్, రాయ్‌పురి రహ్మతుల్లాహి అలైహ్ గారు హకీమ్ నూరుద్దీన్‌తో ఏమి పలికిరి?

**జ.** షాహ్ అబ్దుర్రహీమ్, రాయ్‌పురి రహ్మతుల్లాహి అలైహ్ గారు హకీమ్ నూరుద్దీన్‌తో "నీవు మతభ్రష్టుడ వగుదువు, కాబట్టి జాగ్రత్తగా యుండుము" అని ముందే తెలిపి యుండిరి.

**297.** "హజ్రత్ ముఫ్తీ గారు! నేను ఉద్యమ మార్గదర్శనము కొరకుకు వెళ్ళుచున్నాను.  మరియు నా కఫన్ (శవ వస్త్రము) ను కూడ నాతో పాటు తీసుకెళ్ళు చున్నాను. అని చెప్పి తన కఫన్‌ను తీసి చూపించి, నేను శాస్త్రానుసారము ఖాదియానీయులను కాఫిర్లని ఋజువు చేసెదను లేదా నా ప్రాణములను అర్పించెదను. అంతేగానీ ప్రాణాలతో తిరిగి ఇంటికి వెళ్ళే ఉద్దేశ్యము లేదు" అని పలికెను. అంతిమ ప్రవక్తత్వము కొరకు ఇంతటి త్యాగమును సూచించు ఈ పలుకులను ఎవరు పలికిరి?

**జ.** అంతిమ ప్రవక్తత్వ ఉద్యమ ప్రోత్సాహక నాయకుడైన హజ్రత్ మౌలానా సయ్యిద్ యూసుఫ్ బనోరీ రహ్మతుల్లాహి అలైహ్ గారు పై పలుకులు పలికిరి.

**298.** "ఖాదియానీయులు ఇస్లామ్ ద్రోహులు మరియు దేశ ద్రోహులై యున్నారు" ఈ పలుకులు ఇస్లామ్ మేలును కాంక్షించు ఏ వ్యక్తి పలికెను?

**జ.** అల్లామ ఇఖ్బాల్ రహ్మతుల్లాహి అలైహ్ గారు.

**299.** అల్లామ ఇఖ్బాల్ ఖాదియనీయులను ఎట్లు పోల్చెను?
**జ.** ఖాదియానియత్వము యూదుల యొక్క నకలు అని పోల్చెను.

**300.** "డాక్టర్ గారు! మీరు సాక్ష్యముండ వలయును, నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారిని ప్రేమించు వాడను" అని ఎవరు పలికిరి?
**జ.** ఆఘా షోరిష్ కష్మీరీ రహ్మతుల్లాహి అలైహ్ గారు.

**301.** ఏ రచన మూలముగా మౌలానా మౌదూదీ రహ్మతుల్లాహి అలైహ్ గారికి ఉరిశిక్ష విధించడమైనది?
**జ.** "ఖాదియానీ మస్అలా" అను పేరు గల పాంప్లెటు వ్రాయుట వలన.

**302.** అంతిమ ప్రవక్తత్వపు ఉద్యమములో చేరిక వల్ల ఉరిశిక్ష విధించుటను విని మౌలానా మౌదూది రహ్మతుల్లాహి అలైహ్ గారు ఏమి పలికిరి?
**జ.** "జీవితము, మరణముల తీర్పు భూమిపై జరుగదు, ఆకాశములో జరుగును. కాబట్టి నేను ప్రభుత్వమును క్షమాబిక్ష పెట్టమని అర్థించను" అని పలికిరి.

**303.** "మీర్జా ఖాదియానీ, దజ్జాల్ అయి యుండెను. దజ్జాల్ అయి యుండెను. నేను ఈ విషయముగా ఆంగ్ల చట్టమునకు, నియమ నిబంధనలకు బద్ధుడను కాను. నేను ముహమ్మదీయ చట్టమునకు, నియమ నిబంధనలకు బద్ధుడను" అని అన్న పలుకులు, ఏ ముస్లిమ్ మహానుభావుడు పలికినవి?
**జ.** మౌలానా జఫర్ అలీ ఖాన్ రహ్మతుల్లాహి అలైహ్ గారు.

**304.** ఖాదియానియత్వమును గజ్జికుక్క కన్నా హీనమని పల్కిన మహాత్ముని పేరేమిటి?
**జ.** జస్టిస్ పీర్ ముహమ్మద్ కరమ్‌షాహ్ అల్‌అజ్‌హరీ.

**305.** ఖాదియానియత్వమునకు ప్రతికూలముగా రచింప బడిన పుస్తకములను కొన్నింటిని పేర్కొనుము?
**జ. 01.** ఖాదియానీ మజ్‌హబ్ కా ఇల్మీ ముహాసిబ.

**02.** ఖత్‌మె నబువ్వత్ కామిల్

**03.** తొహ్‌ఫయె ఖాదియానియత్

**04.** రద్దె ఖాదియానియత్‌కే జర్రీన్ ఉసూల్

**05.** సుబూత్ హాజిర్ హై

**06.** ముహమ్మదీయ పాకెట్ బుక్ బజవాబ్ అహ్మదియ పాకెట్ బుక్

**07.** తహ్‌రీకె ఖత్‌మె నబువ్వత్

**08.** ఫిత్నయె మీర్జాయియత్ ఔర్ అదాలతీ ఫైసలే

**09.** ఖాదియానియత్ తహ్‌లీల్ వ తజ్‌జియహ్

**10.** ఇహ్తిసాబె ఖాదియానియత్.

************

# 18. హజ్రత్ ఇమామ్ మహ్దీ అలైహిర్రిజ్వాన్‌కు సంబంధించి ఇస్లామీయ విశ్వాసములు

**306.** హజ్రత్ ఇమామ్ మహ్దీ యొక్క పేరు ఏమై యుండును?
**జ.** హజ్రత్ ఇమామ్ మహ్దీ యొక్క పేరు ముహమ్మద్ అయి యుండును.

**307.** హజ్రత్ ఇమామ్ మహ్దీ యొక్క తల్లిదండ్రుల పేర్లు ఏమై యుండును.?
**జ.** హజ్రత్ ఇమామ్ మహ్దీ యొక్క తండ్రి పేరు అబ్దుల్లాహ్ మరియు తల్లి యొక్క పేరు ఆమినా అయి యుండును..

**308.** హజ్రత్ ఇమామ్ మహ్దీ ఎక్కడ పుట్టును?
**జ.** మదీన మునవ్వరహ్‌లో.

**309.** హజ్రత్ ఇమామ్ మహ్దీ ఎవరి సంతానములో పుట్టును?
**జ.** మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ప్రియ పుత్రిక హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా యొక్క సంతానములో పుట్టును.

**310.** హజ్రత్ ఇమామ్ మహ్దీ ఆకారములో ఎవరి వలె యుండును?
**జ.** మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి వలె.

**311.** హజ్రత్ ఇమామ్ మహ్దీ మదీనా మునవ్వర నుండి ఎక్కడికి వెళ్ళెదరు?
**జ.** మక్కా ముకర్రమాకు.

**312.** ఏ ప్రదేశములో ప్రజలు హజ్రత్ ఇమామ్ మహ్దీ చేతిపై బయ్అత్ (ప్రమాణము) చేయుదురు?
**జ.** కాబా గృహమందలి హజరె అస్వద్ మరియు మఖామె ఇబ్రాహీమ్ మధ్యలో ప్రజలు ఆయన చేతిపై బయ్యత్ చేయుదురు.

**313.** హజ్రత్ ఇమామ్ మహ్దీ ఎన్ని సంవత్సరములు రాజ్యమేలుదురు?
**జ.** ఏడు సంవత్సరములు.

**314.** హజ్రత్ ఇమామ్ మహ్దీను ఎదుర్కొనుట కొరకు సైన్యము ఏ దేశము

నుండి వచ్చును?
**జ.** షామ్ దేశము నుండి.

**315.** హజ్రత్ ఇమామ్ మహ్దీను ఎదుర్కొనుటకు వచ్చిన షామ్ దేశపు సైన్యము యొక్క పర్యవసానమేమగును?
**జ.** మక్కా మరియు మదీనాల మధ్య సమాధి చేయ బడుదురు.

**316.** హజ్రత్ ఇమామ్ మహ్దీ గారు ముందు ఉద్భవించెదరా? లేక ఈసా అలైహిస్సలామ్ గారు ముందు అవతరించెదరా?
**జ.** హజ్రత్ ఇమామ్ మహ్దీ గారు ముందు ఉద్భవించెదరు.

**317.** హజ్రత్ ఇమామ్ మహ్దీ అలైహిస్సలామ్, మరియు హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ – ఇద్దరును ఒకటేనా?
**జ.** కాదు. ఇద్దరు వేర్వేరు వ్యక్తులు.

**318.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ఏ అనుచరుని నాయకత్వమున (వెనుక) నమాజ్‌ను ఆచరించెదరు?
**జ.** హజ్రత్ ఇమామ్ మహ్దీ అలైహిస్సలామ్ గారి నాయకత్వమున.

**319.** హజ్రత్ ఇమామ్ మహ్దీ అలైహిస్సలామ్ గారి మరణము ఎక్కడ సంభవించును?
**జ.** బైతుల్ ముఖద్దస్‌లో.

**320.** జనాజా నమాజ్ ఎవరు చదివించెదరు?
**జ.** హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు పలుకుల ప్రకారము హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు జనాజా నమాజ్‌ను చదివించెదరు.

**321.** ఎక్కడ సమాధి చేయబడుదురు?
**జ.** బైతుల్ ముఖద్దస్‌లో.

**322.** ఇమామ్ మహ్దీ ప్రవక్త యగునా?

**జ.** లేదు. అతను ప్రవక్త కాదు, వారిపై దివ్యవాణి అవతరించదు, ఆయనగారు ప్రవక్త అని ప్రకటన కూడ చేయరు.

**323.** ఇమామె మహ్‌దీని ప్రవక్తగా భావించి అతనిపై ఎవరైనా విశ్వాసము ప్రకటించెదరా?
**జ.** లేదు.

**324.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ, మహ్‌దీనని కూడ ప్రకటించు కొనెనా?
**జ.** ఔను, తాను మహ్‌దీనని కూడ ప్రకటించు కొనెను.

**325.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ తాను మహ్‌దీనని ఎప్పుడు ప్రకటించుకొనెను?
**జ.** 1894 వ సంవత్సరములో తాను మహ్‌దీనని ప్రకటించు కొనెను.

**326.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ, మహ్‌దీ ఎందుకు కాలేదు?
**జ.** ఇమామ్ మెహ్‌దీ అలైహిస్సలామ్ గారు హజ్రత్ అలీ రజియల్లాహు అన్‌హు గారి కుమారుడు హజ్రత్ హసన్ రజియల్లాహు అన్‌హు గారి సంతానములో జన్మింతురు. కానీ మిర్జా మొఘల్ వంశములో జన్మించెను, మరియు పఠాన్. అంతేకాక సయ్యిద్ కూడ కాదు.

**327.** మిర్జా ఖాదియానీ తాను మహ్‌దీ యని చేసు కొనిన ప్రకటన ఎట్లు అపధ్ధమని చెప్పగలము?
**జ.** ఎందు వలననగా, మిర్జా ఖాదియానీ తండ్రి పేరు గులామ్ మిర్జా మరియు తల్లి పేరు చిరాగ్ బీబీ అయి యుండెను. హజ్రత్ ఇమామ్ మహ్‌దీ యొక్క తండ్రి పేరు అబ్దుల్లాహ్ మరియు తల్లి పేరు ఆమిన అయి యుండును.

**328.** హజ్రత్ ఇమామ్ మహ్‌దీ మదీన మునవ్వరహ్‌లో జన్మించెదరు, మరి మిర్జా అహ్మద్ ఖాదియానీ ఎక్కడ జన్మించెను?
**జ.** మిర్జా అహ్మద్ ఖాదియానీ ఖాదియాన్‌లో జన్మించెను, ఖాదియాన్ హిందూ

దేశములో కలదు.

**329.** ఇమామ్ మహదీ రాజు కాగలరు, మరి మిర్జా ఖాదియానీ రాజుగా యుండెనా?

**జ.** మిర్జా ఖాదియానీ రాజు కాదు గదా, తన గ్రామమైన ఖాదియానీ యొక్క చౌధరీ (మునసబు) కూడ కాదు.

**330.** హజ్రత్ ఇమామ్ మహ్‌దీ షామ్ దేశమునకు వెళ్ళి ధర్మ యుద్ధము మరియు సంహారము చేయుదురు, మరి మిర్జా అహ్మద్ ఖాదియానీ షామ్ దేశమునకు వెళ్ళాడా?

**జ.** అతడు షామ్ దేశపు ముఖము కూడ చూడ లేదు.

**331.** హజ్రత్ ఇమామ్ మహ్‌దీ ముస్లిమ్‌ల సైన్యమును సిద్ధపరచెదరు, మరి మిర్జా అహ్మద్ ఖాదియానీ కూడ ఈ పనిని చేసెనా?

**జ.** తన జీవితాంతము ఆంగ్లేయుల సేవలో గడిపి వేసినతను, (ముస్లిమ్‌ల) సైన్యమును ఎక్కడ సిద్ధపరచ గలడు, అంతేగాక ఆంగ్లేయులను ఎదిరించు ముజాహిద్దీన్‌లను కాఫిర్‌లు (అవిశ్వాసులు) అను చుండెను. ఆంగ్లేయుల వేగులవాడై (సిఐడి) యుండెను.

**************

# 19. హజ్రత్ ఈసా అలైహిస్సలామ్‌కు సంబంధించి ఇస్లామీయ విశ్వాసములు

**332.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ ఎవరు?

**జ.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్, అల్లాహు తఆలా యొక్క మిక్కిలి శ్రేష్ఠమైన ప్రవక్త.

**333.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్‌పై అవతరించిన దైవదత్త గ్రంథమేది?

**జ.** ఇంజీల్ (బైబిల్) అవతరించినది. (సూరహ్ అల్ హదీద్, సూ. 27)

**334.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ ఎట్లు జన్మించిరి?

**జ.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారిని అల్లాహు తఆలా తన శక్తి సామర్థ్యములతో తండ్రి లేకుండ పుట్టించెను.

**335.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ తండ్రి లేకుండ జన్మించెనని ఖుర్ఆన్ లోని ఏ సూక్తి యందు తెలుపబడి యున్నది?

**జ.** సూరయె ఆలెఇమ్రాన్ లోని 60 వ సూక్తి యందు తెలుపబడి యున్నది.

**336.** ఖుర్ఆన్‌ను ఆక్షేపించుచు, నిరాకరించుచు, మిర్జా ఖాదియానీ హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారి తండ్రి పేరేమని తెలిపెను?

**జ.** యూసుఫ్ నజ్జార్.

**337.** మిర్జా ఖాదియానీ ఎటువంటి పలుకులతో హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారి పుట్టుకను గూర్చి పరిహాసమాడెను?

**జ.** మిర్జా ఖాదియానీ ఇట్లు పలికెను: "ఆయనగారి వంశము మిక్కిలి పవిత్రమైనది, ముగ్గురు (మూడు తరాల) నాన్నమ్మలు మరియు అమ్మమ్మలు లంజరికము చేసేవారు". (రూహానీ ఖజాయిన్, భా. 11, పే. 291)

**338.** మిర్జా ఖాదియానీ, హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారిపై ఎటువంటి నిందలు మోపెను?

**జ.** మిర్జా ఖాదియానీ ఇట్లు పలికెను: "హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారికి తిట్టడం బాగుగా అలవాటై యుండెను. చిన్న చిన్న విషయానికి కూడ కోపము వచ్చేది. అతనికి అపద్ధము చెప్పే అలవాటు కూడ ఉండెడిది." (రూహానీ ఖజాయిన్, భా. 11, పే. 289)

**339.** మిర్జా ఖాదియానీ, హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారిపై ఏ నిందను మోపెను?

**జ.** మిర్జా ఖాదియానీ ఇట్లు తెలిపెను: హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు ఏదైన రోగ కారణముననో, లేక అలవాటు వలననో సారాయి త్రాగు చుండిరి. (రూహానీ ఖజాయిన్, భా. 19, పే. 71)

**340.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారిని గూర్చి ఇస్లామీయ నమ్మకమేమిటి?

**జ.** "హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు శరీరము మరియు ఆత్మ (ప్రాణము) తో బాటు ఆకాశము పైకి తీసుకొనబడిరి. ఇంకను ఆకాశములో బ్రతికి యున్నారు. ప్రళయ సమీప కాలమున మరల భూలోకమునకు వత్తురు" అనునది ఇస్లామీయ నమ్మకము.

**341.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారి మరణము సహజసిద్ధమా లేక చంపబడిరా?

**జ.** లేదు, ఆయన మరణించనూ లేదు, చంపబడనూ లేదు. ఆకాశము పైకి ఎత్తుకొన బడిరి. (సూరతు న్నిసా, సూ. 157,158)

**342.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు ఆకాశమునకు ఎత్తుకొనబడి రనుటను ఖుర్ఆన్ ద్వారా ఋజువు చేయుము?

**జ.** సూరహ్ ఆలెఇమ్రాన్ యొక్క 55 వ సూక్తిలో ఇట్లున్నది: అల్లాహ్ ఇట్లు పలుకు చున్నాడు: "ఓ ఈసా! నిన్ను క్షేమముగా నేను వాపసు తీసుకొందును. మరియు నిన్ను నావైపు పిలుచుకొందును. అవిశ్వాసుల యొక్క బాధలు / నిందల నుండి నిన్ను నేను పరిశుభ్రపరతును."

**343.** హదీసు గ్రంథములో హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు

అవతరించునట్లు పేర్కొనబడి యున్నదా లేక ప్రత్యక్ష్యమగునని యున్నదా?
**జ.** హదీసు గ్రంథములో హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు అవతరించునట్లు పేర్కొనబడియున్నది.

**344.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు అవతరించెదరా? లేక పుట్టెదరా?
**జ.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు అవతరించెదరు. ఆయన ఇక పుట్టరు.

**345.** ప్రళయకాల సమీపమున హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు అవతరించుటకు సంబంధించి ఏదైనా ఖుర్ఆన్ సూక్తిని ఎరుంగుదురా?
**జ.** అన్నిసా సూరహ్ లోని, 159 వ సూక్తి. గ్రంథప్రజలలో తమ మరణానికి పూర్వం ఈసా అలైహిస్సలామ్‌ను విశ్వసించని వారు ఉండరు.

**346.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారి అవతరణ విషయముగా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఏమి తెలిపిరి?
**జ.** "మర్యమ్ కుమారుడు హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు భూమిపై అవతరించెదరు. తరువాత పెండ్లి చేసుకొందురు. వారికి సంతానము కలుగును. 40 సంవత్సరములు జీవించి యుందురు. తరువాత మరణింతురు. తరువాత నాతో పాటు నా సమాధికి సమీపమున సమాధి చేయబడుదురు. (మిష్కాతెషరీఫ్)

**347.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు ఏ పట్టణములో అవతరించెదరు?
**జ.** దమష్ఖ్ పట్టణములో.

**348.** దమష్ఖ్ పట్టణము ఏ దేశములో కలదు?
**జ.** సిరియా (షామ్).

**349.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు ఆకాశము నుండి ఎట్లు అవతరించెదరు?
**జ.** ఇద్దరు అల్లాహ్ దూతలపై రెండు చేతులుంచి దిగెదరు.

**350.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు భూమిపై అవతరించినప్పుడు ఏ రంగు దుస్తులలో యుందురు?

**జ.** రెండు పశుపు రంగు దుస్తులు ధరించి యుందురు.

**351.** హ్రజత్ ఈసా అలైహిస్సలామ్ గారు ఏ సమయములో భూమిపై అవతరింతురు?
**జ.** ఫ్రజ్ నమాజ్ సమయమున. ఫ్రజ్ నమాజ్ కొరకు అజాన్ అయిన తరువాత జమాఅత్‌తో నమాజ్ చదువుట కొరకు అఖామత్ పలుకు సమయమున అవతరించెదరు.

**352.** హ్రజత్ ఈసా అలైహిస్సలామ్ గారు అవతరించిన తరువాత ఫ్రజ్ నమాజ్ ఎవరి వెనుక ఆచరింతురు?
**జ.** హ్రజత్ ఇమామ్ మహ్‌దీ వెనుక ఆచరింతురు.

**353.** ఫ్రజ్ నమాజ్ తరువాత హ్రజత్ ఈసా అలైహిస్సలామ్ గారు ఎవరి అన్వేషణలో బయలుదేరుదురు?
**జ.** దజ్జాల్ యొక్క అన్వేషణలో.

**354.** హ్రజత్ ఈసా అలైహిస్సలామ్ గారిని చూసిన తరువాత దజ్జాల్ పరిస్థితి ఎట్లుండును?
**జ.** హ్రజత్ ఈసా అలైహిస్సలామ్ గారిని చూసిన తరువాత దజ్జాల్, నీటిలో ఉప్పు కరిగినట్లు కరిగి పోవును.

**355.** దజ్జాల్‌ను ఎవరు చంపెదరు?
**జ.** హ్రజత్ ఈసా అలైహిస్సలామ్ గారు.

**356.** హ్రజత్ ఈసా అలైహిస్సలామ్ గారు దజ్జాల్‌ను ఏ ప్రదేశములో చంపెదరు?
**జ.** పాలస్తీనా లోని 'లద్' అను ప్రదేశమందు. ప్రస్తుతము అచ్చట ఫలస్తీన్ విమానాశ్రయము కలదు.

**357.** హ్రజత్ ఈసా అలైహిస్సలామ్ గారు ఇహ లోకములో ఎంత కాలముందురు?
**జ.** 40 లేక 45 సంవత్సరము లుందురు.

**358.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు ఏ ప్రదేశములో సమాధి చేయబడుదురు?

**జ.** గుంబదె ఖిజ్ర (మదీన పట్టణము లోని ప్రవక్తగారి మసీదు నందు కలదు) యొక్క క్రింది భాగమున, 4 వ సమాధి హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారిది అగును.

**359.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు, ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ప్రక్కన సమాధి చేయబడుననుటకు ఏమైనా ఋజువు కలదా?

**జ.** మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపిరని ఉమర్ రజియల్లాహు గారి కుమారుడు అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు గారు తెలిపనట్లు మిష్కాత్ షరీఫ్‌లో కలదు.

**360.** దజ్జాల్ యొక్క నుదుటిపై ఏమి వ్రాయబడి యుండును?

**జ.** అతని నుదుటిపై కాఫిర్ (అవిశ్వాసి) కా, ఫ , ర ఆకారములో వ్రాయబడి యుండును.

**361.** దజ్జాల్ ఏ కంటితో చూచును?

**జ.** ఎడమ కంటితో.

**362.** దజ్జాల్ దేనిపై ప్రయాణించెడివాడు?

**జ.** గాడిద పై.

**363.** ఎంత మంది యూదుల సైన్యము దజ్జాల్‌తో పాటు యుందురు?

**జ.** డెబ్బది వేలు.

**364.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారిని ఆకాశముపైకి తీసుకొనబడెననుటను నిరాకరించిన తెగ పేరేమిటి?

**జ.** ఖాదియానీయులు.

**365.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారిని గూర్చి ఖాదియానీయుల విశ్వాస

మేమిటి?

**జ.** ఖాదియానీయుల విశ్వాసము ప్రకారము, హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు మరణించిరి. వారి సమాధి హిందూ దేశములోని కశ్మీర్ రాష్ట్రములోని ఖానియార్ ప్రాంతములో కలదు.

**366.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్‌గారు రెండవసారి ఇహలోకమునకు వచ్చుటను తెలియజేయు హదీసుల అర్థమును ఖాదియానీయుల ఏమని చెప్పుదురు?

**జ.** ఇచ్చట హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు అనికాదు, మసీలె మసీహ్ (మసీహ్ పోలికగల) అని ఖాదియానీయుల అర్థము.

**367.** "మసీలె మసీహ్" ను గూర్చి ఖాదియానీయులు ఏమి వివరణనిచ్చిరి?

**జ.** "ఏసుక్రీస్తు లాంటి ఇంకొకరు వస్తారు, కానీ మర్యమ్ కుమారుడైన ఏసుక్రీస్తు రాడు" అని ఖాదియానీయులు పలుకు చున్నారు.

**368.** ఖాదియానీయుల నమ్మకానుసారము మసీలె మసీహ్ ఎవరు?

**జ.** మిర్జాగులామ్ అహ్మద్ ఖాదియానీ.

**369.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు చంపబడిరని ఎవరు నమ్ముచున్నారు?

**జ.** యూదులు మరియు క్రైస్తవులు.

**370.** హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారు మరణించిరను నమ్మకము ఎవరు కలిగి యున్నారు?

**జ.** ఖాదియానీ మత భ్రష్టులు మరియు బహాయీ వర్గము.

************

Free Distribution of Telugu Books
Published By

## MAJLISE TAHAFFUZE
# KHATM-E-NUBUWWAT TRUST




www.alakramgraphics.in 7386460630

The 'MAJLISE TAHAFFUZE KHATM-E-NUBUWWAT TRUST' publishes and distributes religious content in different languages, on topics such as Seerat an-Nabi Sallallaho Alyhi Wasallam, the importance of Khatm-e-Nabuwwat, and the importance of rectification of Fitna-e-Qadiyaniat. Usually this content is distributed for free. We request all our Muslim brothers and sisters to donate generously to help this noble cause.


## MAJLISE TAHAFFUZE
# KHATM-E-NUBUWWAT TRUST (T.S & A.P)

#22-1-482/A, Adjacent, Masjid-e-Almas, Kaliqabar,
Chaderghat, Hyderabad-24, Telangana.
Mobile : 9849436632, 9985030527 E-mail : mtknap@gmail.com
A/c No. 19380100008353, Bank of Baroda Chanchalguda Branch Hyderabad.
www.facebook.com/mtknap